విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శుక్రవారం 26 జనవరి 2024 | 8పేజీలు

రిపబ్లిక్ స్ఫూర్తితో మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆటల పోటీలు ప్రారంభించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాథ్ రెడ్డి

---- వివరాలు మెయిన్ పేజీలో ----

ఓటు హక్కును వంద శాతం వినియోగించుకోవాలి

- కలెక్టర్ వెంకటరమణా రెడ్డి

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్ గా వుండాలి : కమిషనర్ హరిత

విశాలాంధ్ర - తిరుపతి: ఓటు హక్కును పొందిన ప్రతి ఓటర్ వంద శాతం ఓటు హక్కును వినియోగించుకోవాలని తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్ గా నమోదు చేసుకోవాలని ర్యాలిలో ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ర్యాలిని ప్రారంభించిన తిరుపతి ఓటర్ నమోదు అధికారి, తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ హరిత అన్నారు. జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా గురువారం తిరుపతి పాత మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందర నుండి ర్యాలిగా తుడా కార్యాలయం వెనుక వున్న కచ్చాపి ఆడిటోరియం వరకు ప్రజలు, బూత్ లెవెల్ ఆఫిసర్లు, ఎన్నికల విధుల సిబ్బంది పాల్గొన్నారు. కచ్చపి ఆడిటోరియంలో జరిగిన 14వ జాతీయ ఓటర్ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం మనకు కల్పించిన హక్కుల అన్నింటి కంటే ముఖ్య మైనది ఓటు హక్కుని, ఓటు హక్కు సమాజానికి సంబందించిందని తెలిపారు. మీరు ఎన్నుకొనే ప్రభుత్వము మీ హక్కులను కాపాడే ప్రభుత్వంగా ఉండాలంటే అందరూ ఓటు హక్కును వినియోగించు కోవలన్నారు. కులం,మతం,డబ్బులు చూడకుండా వంద శాతం ఓట్లు వేసినట్లు అయ్యితే అద్భుతమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవచ్చున్నారు. ఓటు హక్కు వినియోగంపై జిల్లా యంత్రాంగం అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్, తిరుపతి నియోజకవర్గం ఓటర్ నమోదు అధికారి హరిత ఐఏఎస్ ర్యాలిని ప్రారంభిస్తూ 18 సంవత్సరాలు నిండిన వారు ఓటర్ గా నమోదు చేసుకోవాలని, ఇంకా కూడా ఏవరైన ఓటర్ గా నమోదు చేసుకోకుండా వుంటె వెంటనే ఓటర్ గా నమోదు చేసుకోవాలన్నారు. ఇప్పటికే ప్రచురితమైన ఓటర్ లిస్టులో తమ తమ పేర్లను సరి చూసుకోవాలని, పొరబాటున మీ పేర్లు లేకుంటె వెంటనే నమోదు చేసుకోవాలన్నారు. కచ్చపి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న అందరి చేత కమిషనర్ హరిత ఐఏఎస్ ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ లు, ఈ.ఆర్.ఓలకు, ఏ.ఈ.ఆర్.ఓలకు, బి.ఎల్.ఓలకు ప్రశంసాపత్రాలను, 18 సంవత్సరాలు నిండి ఓటర్ గా నమోదైన యువతకు

2లో

ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగం కల్పించిన

వజ్రాయుధం ఓటు హక్కు

- జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగం కల్పించిన వజ్రాయుధం ఓటు హక్కు అని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఎస్. షన్మోహన్ పేర్కొన్నారు.గురువారం 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి ఐ.కరుణ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన యువతీ యువకు లందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలనన్నారు. మీ తల్లిదండ్రులు తమ ఓటు హక్కును వినియోగించుకొనేలా అవగాహన పెంచాలని మన ఇంట్లో ఓటు హక్కు ను కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును నిష్పక్షపాతంగా వినియోగించుకోవాలని తెలిపారు. బ్రిటిష్ వారి నుండి మనం స్వాతంత్రం పొందిన తర్వాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం నుండి మనం పొందిన హక్కుల్లో ముఖ్యమైనది ఓటు హక్కు అని దీనిని మరొకరికి మార్చడానికి మన తరఫున ఇంకొకరు ఓటు వేయడానికి హక్కు లేదన్నారు. ఓటు హక్కు మన ప్రాథమిక హక్కుల్లో ఒక భాగమని దీనికి భంగం కలిగినచో సుప్రీంకోర్టు, హైకోర్టులను ఆశ్రయించవచ్చునన్నారు. జాతీయ క్రీడాకారుడు జిల్లా ఐకాన్ తులసి రెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కు అనేది ఆయుధమని కావున ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. జాతీయ బ్యాట్మెంటన్ క్రీడా కారి ఙి గుల్జార్ మాట్లాడుతూ ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు.

2లో

దేశ ఆర్థిక వ్యవస్థ, సాంస్కృతిక రంగాలలో

పర్యాటక శాఖను ప్రోత్సహించాలి

: పర్యాటకశాఖ రీజనల్ డైరెక్టర్

ఉపాధి మరియు వ్యవస్థాపకతను పెంపొందించడంలో పర్యాటక శాఖ పాత్ర గణనీయమైనది : వైస్ ఛాన్సర్

ఘనంగా పర్యాటక దినోత్సవం వేడుకలు



విశాలాంధ్ర - తిరుపతి: భారతదేశం యొక్క ఆర్థిక వ్యవస్థ, సాంస్కృతిక రంగాలలో పర్యాటక శాఖను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని పర్యాటకశాఖ రీజనల్ డైరెక్టర్ రమణా ప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియం నందు జాతీయ పర్యాటక దినోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముందుగా జాతీయ పర్యాటక దినోత్సవం సందర్భంగా గురువారం ఉదయం 7 గంటలకు స్థానిక మహతి ఆడిటోరియం నుండి శ్రీ పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయం వరకు 2 కె రన్ కార్యక్రమంను జిల్లా రెవెన్యూ అధికారి పెంచల్ కిషోర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం స్థానిక శ్రీ పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయంలోనీ ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ భారతి , పర్యాటకశాఖ రీజనల్ డైరెక్టర్ రమణా ప్రసాద్, జిల్లా పర్యాటక శాఖ అధికారి రూపేంద్రనాథరెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా పర్యాటకశాఖ రీజనల్ డైరెక్టర్ మాట్లాడుతూ..

2లో

---- ప్రజాస్వామ్యంలో ----

ప్రజల తలరాతలను మార్చేది ఓటే

- డిఆర్ఓ రాజశేఖర్

విశాలాంధ్ర -చిత్తూరు: ప్రజాస్వామ్య దేశంలో ప్రజల తలరాతలను మార్చేది ఓటేనని , ఓటు హక్కు విలువైనదని ఓటు నమోదు చేసుకోవడంతో పాటు ఓటు హక్కు వినియోగించుకునే అంతవరకు క్షేత్రస్థాయిలో స్వయం సహాయక సంఘాలుచురుకైన పాత్ర పోషించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్. రాజశేఖర్ తెలిపారు. గురు వారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని డి ఆర్ డి ఏ పిడి తులసి ఆధ్వర్యంలో చిత్తూరులో జిల్లా మహిళా సమాఖ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వివిధ మండలాల నుంచి వచ్చిన స్వయం సహాయక సంఘాల సభ్యులు

2లో

ఓటు హక్కును వినియోగించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి) ఓటర్ గుర్తింపు కార్డులను జిల్లా కలెక్టర్, కమిషనర్ పంపిణీ చేశారు. 5 మంది పయోవృద్ధులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్ సిటీ జి.ఎం చంద్రమౌళి, ఆర్డీఓలు, ఈ.ఆర్.ఓలు నిశాంత్ రెడ్డి, కిరణ్ కుమార్, చంద్ర ముని, రవిశంకర్ రెడ్డి, శ్రీనివాసులు, అర్బన్ తహశీల్దార్ వెంకటరమణ, డిప్యూటీ తాసీల్దార్లు అశోక్ రెడ్డి, రామచంద్ర, జానీ భాష, మునిసిపల్ ఆర్వోలు కె.ఎల్.వర్మ, సేతుమాధవ్, హెల్త్ ఆపీసర్ డాక్టర్ యువఅన్వేష్‌రెడ్డి, మేనేజర్ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక శాఖను ప్రోత్సహించాలి

(మొదటి పేజీ తరువాయి) భారతదేశం యొక్క ఆర్థిక వ్యవస్థ, సాంస్కృతిక రంగాలలో పర్యాటక శాఖ ప్రముఖమైందని తెలిపారు. పర్యాటక శాఖ గురించి అవగాహన కలిగి సంస్కృతులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. వివిధ పర్యాటక ప్రాంతాలను సందర్శించే ప్రయాణకుల పట్ల సానుకూలంగా సహకరించడంలో పర్యాటక శాఖ ప్రముఖ పాత్ర పోషిస్తుంది అని అన్నారు. పర్యాటకులకు మౌలిక సదుపాయాలు కల్పించడం వంటి సేవతో పాటు పెట్టుబడి పెట్టడానికి ప్రభుత్వం మరియు ప్రైవేటు కార్యకలాపాలలో పర్యాటక రంగం ప్రోత్సహిస్తుందన్నారు. జిల్లాలోని గండికోట, మైపాడు బీచ్, లంబసింగి వంటి వివిధ పర్యాటక ప్రాంతాల అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, పర్యాటక శాఖ మంత్రి ఆర్ కే రోజా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పర్యాటక అభివృద్ధి కోసం జిల్లాలో యువ టూరిజం క్లబ్ లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ.. ఉపాధిని అందించడం మరియు వ్యవస్థాపకతను పెంపొందించడం కోసం పర్యాటక రంగం గణనీయంగా అభివృద్ధి చెందుతుంది కాబట్టి పర్యాటక రంగం యొక్క ప్రాముఖ్యత మరియు సామాజిక, ఆర్థిక, రాజకీయ మరియు సాంస్కృతిక విలువలపై సమాజంలో అవగాహన పెంపొందించడానికి నేడు జాతీయ పర్యాటక దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. పర్యాటక రంగం యొక్క ప్రచారం, యువ టూరిజం క్లబ్ లను గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని తెలిపారు. హాస్పిటాలిటీ సెక్టార్‌లో నైపుణ్యం కలిగిన టూరిస్ట్ గైడ్‌లుగా మరియు వాలంటీర్లుగా విద్యార్థులను తీర్చిదిద్దడ%శీ% చాలా అవసరం అన్నారు. ప్రతి కళాశాల మరియు పాఠశాల ఒక ప్రత్యేక టూరిజం క్లబ్‌ను ఏర్పాటు చేసి క్లబ్‌ల పనితీరుపై బాధ్యత వహించేలా ఫ్యాకల్టీ మరియు స్టూడెంట్ కో-ఆర్డినేటర్ లను ప్రోత్సహిస్తామనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.టూరిజం రీజనల్ డైరెక్టర్ రమణా ప్రసాద్, జిల్లా పర్యాటక శాఖ అధికారి రూపేంద్రనాథ్ రెడ్డి , విశ్వవిద్యాలయం అధ్యాపకులు విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

వజ్రాయుధం ఓటు హక్కు

(మొదటి పేజీ తరువాయి) ఓటరు నమోదులో విశేష కృషి సల్పిన నగరి ఈ ఆర్ ఓ సుజన,చిత్తూరు, కార్వేటినగరం ఎ ఈ ఆర్ ఓ లు అరుణ, రవి లను సూపర్వైజర్లు, బిఎల్ఓ లు, కంప్యూటర్ ఆపరేటర్లకు అవార్డులను అతిథుల చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీనియర్ సిటిజెన్ లకు సన్మానం చేయడంతో పాటు యువ ఓటర్లుగా నమోదు చేసుకున్న వారికి ఎపిక్ కార్డులను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు చేసిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అవార్డులను ప్రధానం చేశారు. జ్యోతి ప్రజ్వలన తో ఈ కార్యక్రమం ప్రారంభం కాగా జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి తులసి, ఆర్డిఓ చిన్నయ్య, మున్సిపల్ కమిషనర్ అరుణ, చిత్తూరు తహసిల్దారు మురళీమోహన్ సంబంధిత అధికారులు, విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తలరాతలను మార్చేది ఓటే

(మొదటి పేజీ తరువాయి)ట్రైనింగ్ సెంటర్ ఆవరణలో ఓటు యొక్క విలువను సూచిస్తూ వివిధ రకాలుగా ముగ్గులు వేశారు. ఈ కార్యక్రమాన్ని తిలకించిన డిఆర్ఓ అనంతరం జిల్లా సమాఖ్య సమావేశంలో మాట్లాడుతూ మనకోసం మన ప్రతినిధులను ఓటు ద్వారా ఎన్నుకోవాల్సి ఉన్నదని, వారు ప్రజలలో నుంచే రావడం జరుగుతుందని అటువంటి ప్రతినిధులు ఎంపికలో ఓటర్ బాధ్యత అత్యంత కీలకమైనదని ,ప్రతి ఓటు హక్కు కలిగి ఉన్నవారు ఓటును వినియోగించుకునేలా గ్రామ,మండల స్థాయిలలో మహిళా సంఘాల తమ గ్రామసభలలోను మరింత అవగాహన కల్పించాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయించాలని, భారతదేశంలో ప్రజల చేత ప్రజా ప్రతినిధులను ఎన్నుకుని తద్వారా పాలనకుల సాగుతుందన్న విషయాన్ని గుర్తించి క్షేత్రస్థాయిలో పోలింగ్ శాతం పెంచేందుకు కృషి చేయాలన్నారు. మండల సమాఖ్య లో దీనిపై ప్రత్యేక చర్చ కార్యక్రమాల నిర్వహించి మహిళలను చైతన్య పరచాలన్నారు. రాష్ట్రంలో మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నారని తెలిపారు. ఓటింగ్ సమయంలో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు . ఓటు హక్కు నమోదుకు ఎన్నికల సంఘం నిర్దేశించిన సి విజన్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు . డిఆర్డిఏ పిడి తులసి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రాథమిక హక్కుల్లో ఓటు ఎంత విలువైనది అన్నారు . మండల సమాఖ్యలో ఓటు విలువపై ప్రధానంగా చర్చ జరిగి 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడంతోపాటు ఓటు ఉన్న ప్రతి ఒక్కరు దాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా స్వయం సహాయక సభ్యులు కృషి చేయాలి అన్నారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘ సభ్యులు చేపడుతున్న పలు కార్యక్రమాల గురించి వివరించారు. ఓటు విలువలు సూచిస్తూ వేసిన ముగ్గులకు సంబంధించి ఎంపిక చేసిన సంఘ సభ్యులకు జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, యూత్ కోఆర్డినేటర్ ప్రదీప్ పశుసంవర్ధక జెడి ప్రభాకర్ డిపిఎంలు వెంకటేష్ ,రవి, సరితా రెడ్డి పలువురు ఏపీఎంలు, జిల్లా సమాఖ్య ప్రతినిధులు, డి ఆర్ డి ఏ సిబ్బంది స్వయం సహాయ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు,

పార్టీ కోసం సమిష్టి కృషిచేద్దాం

తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పార్టీ గెలుపు కోసం సమిష్టి కృషి చేయాలని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో గురువారం పార్టీ నాయకులతో సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గతం గతః ఐకమత్యంతో పార్టీ గెలుపు కోసం మనందరం చేయి చేయి కలిపి మరోసారి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేయడానికి విభేదాలు వీడి స్నేహపూరితమైన రాజకీయాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. తిరుపతి పట్టణంలో పెద్ద ఎత్తున కార్యకర్తల సమావేశమునకు హాజరుకా వాలని మండల పార్టీ కార్యకర్తలను కోరారు. చిన్నచిన్న విభేదాలు తారాస్థాయికి చేరుకోకుండా ఏకతాటిపై నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాయి లహరి, వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షుడు ఆరణి విద్యానాథరెడ్డి ,సురుటు పల్లి దేవస్థానం చైర్మన్ ఏ వి ఎం బాలాజీ రెడ్డి,బీరేంద్ర రాజు, సింగిల్ విండో చైర్మన్ హరినాథ్ రెడ్డి. ఎంపీపీ మేకల సుబ్బలక్ష్మి, వైస్ ఎంపీపీ మునికృష్ణారెడ్డి, సర్పంచ్ బి వెంకటమ్మ, జె సి ఎస్ కన్వీనర్ అందేన భాస్కర్ రెడ్డి, సోషల్ మీడియా జిల్లా కో కన్వీనర్ వేలూరు రాకేష్, బి ఎస్ కండ్రిగ పంచాయతీ ఉప సర్పంచ్ కె ఎం రాజా, తులసి యాదవ్, జొన్నల గోపాల్ రెడ్డి, కార్యకర్తలు, అధిక సంఖ్యలో యువత హాజరయ్యారు,

సరైన నాయకత్వాన్ని ఎన్నుకోవటానికి

ఓటు హక్కు కీలకం: తహసిల్దార్

విశాలాంధ్ర - చంద్రగిరి: ప్రజాస్వామ్య దేశంలో సరైన నాయకత్వానికి ఎన్ని కోటానికి ఓటు హక్కు కీలకమని తాసిల్దార్ శిరీష తెలిపారు. సమాజంలో స్వేచ్ఛ, స్వాతంత్ర భావనను కలిగించడానికి ఓటింగ్ కీలకమని చంద్రగిరి తాసిల్దార్ శిరీష అన్నారు. గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు తహసిల్దార్ శిరీష అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సరైన నాయకత్వాన్ని ఎన్నుకోవడానిక ఓటింగ్ ఒక ఆయుధం అన్నారు. ఓటు వేయడం హక్కు మాత్రమే కాదు అది అందరి బాధ్యత అని ఆమె గుర్తు చేశారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటు హక్కు పొంది సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పౌరుల ఓట్లు మాత్రమే స్థానిక, ప్రాంతీయ, జాతీయ స్థాయిలో ఎవరు అధికారాన్ని చేపట్టాలో నిర్ణయిస్తాయని ఆమె స్పష్టం చేశారు. తద్వారా దేశం విధానాలు, దిశను నిర్దేశిస్తాయన్నారు. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో యువత ఓటింగ్ మరింత ముఖ్యంగా మారిందన్నారు. అందుకే యువతరం ఓటింగ్ ప్రక్రియలో పాల్గొనేలా, దేశ నిర్మాణంలో భాగస్వాములు అయ్యేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని 2011 నుంచి ప్రతి ఏడాది జనవరి 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలను జరుపుకుంటున్నట్టు ఆమె గుర్తు చేశారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సీనియర్ సిటిజన్స్ ను ఘనంగా సత్కరించారు. ఓటు ప్రాధాన్యతపై నినాదాలు చేస్తూ విద్యార్థులతో పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. బలమైన ప్రజాస్వామ్యం కోసం ఎన్నికల అక్షరాస్యత, భవిష్యత్తు ఓటర్లకు సాధికారత, ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని విద్యార్థులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ హిమబిందు, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

---- టిడిపికి మద్దతిచ్చి ----

బొజ్జల సుధీర్‌రెడ్డిని గెలిపించండి

ఇంటింటికి మీ బొజ్జలలో బొజ్జల రిషితా రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించి, బొజ్జల సుధీర్ రెడ్డిని గెలిపించాలని ఇంటింటికి మీ బొజ్జలలో బొజ్జల రిషితా రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. గురువారం శ్రీకాళహస్తి మండలం, వెంకటాపురం, సుభానాయుడు కండ్రిగ గ్రామాల నందు ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, బొజ్జల సుధీర్ రెడ్డికి మద్దతు ఇచ్చి గెలిపించాలని ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారానికి వెంకటాపురం, సుభానాయుడు కండ్రిగ గ్రామ ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఇంటింటికి తిరుగుతూ టిడిపి ఉమ్మడి మేనిఫెస్టోపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి బత్తి రెడ్డి, సీనియర్ నాయకులు పాపి రెడ్డి, యూనిట్ వెంకట రెడ్డి,మాజీ ఎంపీపీ విజయ లక్ష్మి,చెంచయ్య నాయుడు, రవీంద్రనాద్ రెడ్డి, జగదీశ్ రెడ్డి, తేజ రెడ్డి, దొరరాజ్ రెడ్డి,రామలింగారెడ్డి, కనెప్ప రెడ్డి, చిరంజీవి రెడ్డి, చెంగారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, శ్రీధర్, బత్తయ్య, మహేష్, బత్తయ్య మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా మా బ్యాంకు నందు పి.క్రిష్ణజ్యోతి తండ్రి పి.నాగరాజు మరియు పి.స్వరూప లక్ష్మి భర్త పి.క్రిష్ణజ్యోతి డి.నెం.18-1-712/1, భవానీ నగర్, తిరుపతి టౌన్, తిరుపతి అర్బన్ మండలం, తిరుపతి జిల్లా అనువారు క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని తనఖా యుంచి ఋణము పొందుటకు పత్రములు సమర్పించియున్నారు. సదరు పత్రములకు సంబంధించి పి.క్రిష్ణజ్యోతి తండ్రి పి.నాగరాజు మరియు పి.స్వరూప లక్ష్మి భర్త పి.క్రిష్ణజ్యోతి గారి పేరిట ఉన్న డాక్యుమెంటు నంబరు 5807/2012, తేది 28.11.2012 మరియు సవరణ పత్రము 6068/2012 తేది. 12.12.2012 పత్రములు దారిపోయినవి. సదరు పత్రములు గురించి జి.ఆర్.పి. సికింద్రాబాదు వారికి 04.04.2019న పిర్యాదు చేయగా అందుపై సదరు పోలీసువారు పత్రములు దొరకలేదని 10.11.2023 నాన్‌ట్రేసబుల్ సర్టిఫికేటు (Non-Traceble Certificate) జారీ చేసియున్నారు. సదరు పి.క్రిష్ణజ్యోతి తండ్రి పి.నాగరాజు మరియు స్వరూప లక్ష్మి భర్త పి.క్రిష్ణజ్యోతిగారి ఒరిజినల్ పత్రములకు బదులు నకలు కాపీలు తీసుకొని షెడ్యూలు దాఖలా ఆస్థిపై లోను మంజూరు చేయుటలో ఎవ్వరికైనను ఎలాంటి అభ్యంతరములు ఉన్న యెడల 7 రోజులులోగా క్రింది అడ్రస్సుకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు.

"A" Schedule: Chittoor District, Sri Balaji Registration District, Tirupati, Tirupati Sub-District, Tirupati Urban mandalam, Thimminaidupalem Panchayat, No.9, Akkarampalli Village Accounts, Grand Manor Constructed the land situated in S.No.11/2B/2A, Near Grand World Hotel, an extent of 19915.44 sq.ft or 2,212.83 Sq.yards Bounded on the East by: 40 feet wide Road, West by: 30 feet wide Road, South by: The Land in Survey No.11/2B/2A belongs to Smt.Sujatha, North by: M/s Pardha Park Hill Resorts Private Limited, (Tirumala Balaji Park Hill Resort) between this East to West on the Southern Side: 113'-0" feet or 34.442 meters, East to West on the Northern side: 119'-3" feet or 36.347 meters, North to South on the Eastern side: 171'-6" feet or 52.273 meters, North to South on the Western side: 171'-6" feet or 52.273 meters, admeasuring 19915.44 sq.ft or 2,212.83 Sq.yds Vacant site only

"B" Schedule: (This property sold by the Vendor to the Purchaser under this deed) Proportionate Undivided share of site in A Schedule is 43.57 Sq.yds. Undivided share and interest the aforesaid premises described in Schedule 'A' that is of the extent of 43.57 sq.yds in the 2,212.83 sq.yds of land and the right to use and enjoy the common areas and amenities etc., pertaining to the 000000 of GRAND MANOR aforementioned.

"C" Schedule: (This property sold by the Vendor to the Purchaser under this deed) On that Framed structure of Finished Flat bearing No.109 in the First Floor admeasuring (including Common area) 1261 Sq.feet situated in the building known as GRAND MANOR being constructed in the Premises described in 'A' Schedule set out supra located at No.9, Akkarampalli Village Accounts, Thimminaidupalem Panchayat, Near Grand World Hotel area in the Revenue Survey No.11/2B/2A of Akkarampalli Village Accounts bounded on the North: Open to sky, & Flat No.11o, South: Open to Sky, & Flat No.108, East: 6 feet Common Corridor and Main Entrance, West: Open to sky, 0000 either an assigned/Government or endowment property, the property situated in the Thimminaidupalem Panchayat.

Branch Manager, Bank of Baroda
Annamayya Circle Branch, Tirupati. Cell: 0877-2241292

రా కదలిరా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని స్థానిక టిడిపి కార్యాలయం నందు మైనార్టీ యువ నాయకులు సయ్యద్ సుహేల్ భాష గురువారం రోజున విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీలేరులో జరుగు రా కదలిరా కార్యక్రమానికి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పాల్గొని 2024 ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం దిశా నిర్దేశం చేయడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమం విజయవంతం చేయడం కోసం పార్టీకి సంబంధించిన నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల నేతలందరూ కదిలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది ఎన్నికలు సమీపిస్తున్న వేళ పార్టీ శ్రేణులంతా ఎన్నికలు సిద్ధం కావాలని ఈ కార్యక్రమం కూడా మనకు ఎంతో దోహదప డుతుందని ఇప్పటినుండే పార్టీ క్యాడర్ సైనికుల పనిచేయాలని సూచించడం జరిగింది.

టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా ఉమేష్ రావు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శిగా శ్రీకాళహస్తికి చెందిన డాక్టర్ ఎం. ఉమేష్ రావును నియమించారు. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు బుధవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమించబడిన ఉమేష్ రావును పలువురు అభినందించడంతో పాటు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉమేష్ రావు మాట్లాడుతూ... బీసీలు అందరూ తెలుగుదేశం పార్టీతోనే ఉంటారన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా తనకు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నాయకత్వంలో పార్టీని బలోపేతం చేయడానికి క్రమశిక్షణ కలిగిన సైనికుడిగా పనిచేస్తానన్నారు. తనకు అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో పూర్తి చేస్తానని ఉమేష్ పేర్కొన్నారు.

చాముండేశ్వరి ఆలయంలో అన్నదానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం భాస్కరపేటలో వెలసిన చాముండేశ్వరి అమ్మవారి ఆలయంలో పౌర్ణమిని పురస్కరించుకుని గురువారం అన్నదానం చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు పులి రామచంద్ర ఆధ్వర్యంలో ఈ అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అన్నదానం మహాపుణ్యం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఎం చంద్ర, ఈశ్వరయ్య, కనకయ్య, పులి నాగార్జున, ఎం.ఈశ్వరయ్య, పోతులూరు సోము, సురేంద్ర, పసల కుమార్, బాలా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ మండల అధ్యక్షుడిగా దేవయ్య

విశాలాంధ్ర - కార్వేటినగరం: ఎస్టీయూ కార్వేటినగరం మండల అధ్యక్షుడిగా దేవయ్య, ప్రధాన కార్యదర్శిగా గురవయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర ఉపాధ్యాయ వాణి ప్రధాన సంపాదకులుగాజుల నాగేశ్వరరావు తెలిపారు. గురువారం స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణంలోజరిగిన సమావేశంలో ఎస్టీయూ మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకునున్నారు. మండల ఆర్థిక కార్యదర్శిగా కార్తికేయులు, సహాధ్యక్షుడు అమర్నాధ్. వేణు. ఉపాధ్యాక్షులుగా సుబ్రమణ్యం జగదీషన్,నరిసింహులు, యుగంధర్, శివాజీఇ యశోద. రఘురామకృష్ణంరాజు, లక్ష్మీప్రసాద్, అదనపు ప్రధాన కార్యదర్శులుగా నరేష్,దొరబాబు, సెక్రటరీగా రామూర్తి, శ్రీనివాసులు, దాము,ఈశ్వరయ్య, బలరాం, వెంకటేష్, ఆర్థిక కమిటీ మెంబర్లుగా శివసుబ్రమణ్యం. సర్వతి,జిల్లా కార్యదర్శులుగా హేమచంద్రారెడ్డి, చంద్రశేఖర్, యువరాజు.వెంకటేష్, పలువురు ఎంపికైనట్లు ప్రకటించారు.

ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

విశాలాంధ్ర - నాయుడుపేట: నాయుడుపేట ప్రభుత్వ డిగ్రీకళాశాలనందు గురువారం ప్రిన్సిపాల్ డాక్టర్ మధుసూదనవర్మ ఆధ్వ ర్యంలో జాతీయ ఓటరుదినోత్సవం ఘనంగా నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ వెంకటరామిరెడ్డి, కెమిస్ట్రీ లెక్చరర్ డాక్టర్ సుజన,పొలిటికల్ సైన్స్ లెక్చరర్ శ్రీకిరణ్ ఓటు ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. ఈకార్యక్ర ˘మంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా సమర్థవంతమైన నాయకులకే ఓటు వేయాలని సూచిం చారు .విద్యార్థుల చేత ఓటురు ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రిన్సిపాల్ బహుమతులు అందజేశారు.జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది.

ఓటు ప్రజాస్వామ్యానికి జీవనాడి

---- బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ----

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఓటు ప్రజాస్వామ్యానికి జీవనాడి అని తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గురువారం శ్రీకాళహస్తి పట్టణ శివారులోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో ఓటు హక్కుపై అవగాహన సదస్సు నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అర్హులైన ఓటర్లందరూ ఓటు హక్కు వినియోగించుకున్నపుడే ప్రజాస్వామ్యానికి నిజమైన పండుగ రోజు అన్నారు. ఆ దిశగా ప్రజలను చైతన్య పరచడమే ఓటర్ల దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యమని సుధీర్ రెడ్డి చెప్పారు. ఓటుతోనే దేశ భవిష్యత్తు నిర్ణయించ బడుతుందన్నారు. ప్రజలు మెచ్చిన మంచి ప్రభుత్వం ఏర్పడాలంటే ప్రతి పౌరుడు ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. 18 ఏళ్లు నిండిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవాల్సిన ఆవశ్యకత తప్పక ఉందన్నారు. దేశ భవిష్యత్తుకు యువత వెన్నెముక అన్నారు. అదేవిధంగా యువత వినియోగించుకునే ఓటు హక్కు పై కూడా దేశ భవిత ఆధారపడి ఉందన్నారు. యువత సరైన నాయకులను ఎన్నుకుంటారని... దానివలన ప్రజామోదం పొందిన ప్రభుత్వం వస్తుందన్నారు. తద్వారా భారతదేశం ప్రపంచ దేశాల్లో ముందుకు వెళ్లేందుకు అవకాశం ఉంటుందని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అభిప్రాయ పడ్డారు. ఈ నేపథ్యంలో యువత ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాల్సిన అవసరం ఉందన్నారు. ఓటర్ల నమోదు అనేది నిరంతర ప్రక్రియ అని ఆయన చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో కంటే పట్టణ ప్రాంతాల్లో విద్యావంతులైన యువత ఓటరుగా నమోదు కావడంలో... ఓటు హక్కు వినియోగించుకోవడంలో వెనుకబడి ఉన్నారనన్నారు. ఈ నిర్లక్ష్య ధోరణి విడనాడాలని ఆయన కోరారు. ప్రతి పౌరుడు 18ఏళు నిండిన వారు ఓటు హక్కు పొందాలన్నారు. సరైన రీతిలో ఓటు వేసి వినియోగించుకోవాలని అప్పుడే ఒక మంచి ప్రభుత్వం ఏర్పడి రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధిలో ఉంటుందన్నారు. ఓటును అమ్ముకుంటే అభివృద్ధిలో ఐదేళ్లు వెనకబడి పోతామని ఆయన గుర్తు చేశారు. ఓటు హక్కును వినియోగించుకుంటాం అని ప్రతి ఒక్కరూ ప్రతిన చేయాలని ఆయన కోరారు. ఓటరు తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో నిర్భయంగా, నిష్పాక్షికంగా వినియోగిం చుకునేందుకు భారత ఎన్నికల సంఘం ఎంతో మంచి సదవకాశం కల్పించిందన్నారు. ఈ అవకాశం ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకుని... మన దేశ ప్రజాస్వామ్యానికి పటిష్టమైన పునాది వేయాలని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కోరుకున్నారు. ఇక యువత అడిగిన ప్రశ్నలకు సుధీర్ రెడ్డి సమాధానాలు చెప్పడంతో పాటు పలు హామీలు ఇచ్చారు. స్కిట్ కళాశాలను తెరిపించి ప్రతి యేటా క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. పరిశ్రమలలో 33శాతం స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. స్కిల్ డెవలప్మెంట్ పెట్టి యువత లో నైపుణ్యం పెంపొందిస్తామన్నారు. యువతకు క్రికెట్ స్టేడియం, ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేస్తామన్నారు. మరిన్ని ఆలోచనలతో యువతని ముందుకు నడిపిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

విశాలాంధ్ర - పలమనేరు : ఓటు హక్కును వినియోగించు కుందాం ఆదర్శవంత మైన ప్రజాస్వామ్య వ్యవస్థను తీర్చిది ద్దుకుందాం అని పలమనేరు రెవెన్యూ డివిజనల్ అధికారి మనోజ్ కుమార్ రెడ్డి తెలిపారు. అందులోభాగంగా గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం మానవహారం చేపట్టి జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ..ప్రజాస్వామ్యంలో మాత్రమే బావ స్వేచ్ఛకు అవకాశం ఉంటుంది ముఖ్యంగా యువత విద్యార్థులకు ఓటు హక్కును వినియోగించుకోవాలి అధిక శాతం గ్రామీణ ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకుంటారని పట్టణ ప్రాంత ప్రజలు యువత ఓటు హక్కును వినియోగించుకుని రాజ్యాంగాన్ని గౌరవించుకుని, ప్రజాస్వా మ్యాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉంది అని తెలియజేశారు. అనంతరం మున్సి పల్ పరిధిలో అన్ని పోలింగ్ స్టేషన్ నందు ప్రజల చేత మరియు పాఠశాలలోని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ కుప్పస్వామి,మున్సిపల్ కమీషనర్ కిరణ్ కుమార్, ఎంపీడీఓ విద్యాసాగర్, ఎం ఈ ఓ లీలా రాణీ తో పాటు పాటు అన్ని శాఖల మండల అధికారులు, బి ఎల్ ఓ లు,వార్డు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సదుం మండలంలో ఘనంగా ఓటర్ల దినోత్సవం

విశాలాంధ్ర - సదుం : సదుం మండలం సమాఖ్య పరిధిలో జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా చాలా మందికి సంఘ సభ్యులకు ముగ్గుల పోటీలు నిర్వహిం చడం ఈ పోటీలలో అందరూ ముగ్గులను ఎంతో అందం గా సుందరంగా వేయడం కానీ ఈ పోటీలలో మెరుగైన ముగ్గులను గమనించి ఐదు మందికి బహుమతులు ఇవ్వ డం జరిగింది. తదుపరి సభ్యులకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ర్యాలీలో ఓటు యొక్క గొప్పతనం ఓటు వేయడం వల్ల కలిగే ఉపయోగాలు తెలుపుతూ ఈ కార్యక్రమంలో ఏ. పి. యం. హరిప్రసాద్, సీసీలు మధుసూదన్ రెడ్డి, రమేష్ బాబు, భాను కుమార్, సుజాత, స్త్రీ నిధి మేనేజర్, సంఘ సభ్యులు, సంఘ మిత్రలు పాల్గొన్నారు.

ప్రజా స్వామ్యంలో ఓటే ఆయుధం

విశాలాంధ్ర - కార్వేటినగరం: ప్రజా స్వామ్యంలో ఓటే ఆయుధ మని, ఓటరుగా నమోదైన వారందరూ నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని మండల తహసీల్దార్ రవికుమార్ అన్నారు. గురువారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని పుర్కరిం చుకొ ని ఎంపీడీవొ మోహన్ మురళీ, స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ ఆధ్వర్యంలో భారీ ఎత్తున గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా 14వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని గాండ్ల మిట్ట కూడలీలో ర్యాలీని ఉద్దేశించి తహసీల్దార్ రవికుమార్ మాట్లాడుతూ ఓటు హక్కు నమోదు అయిన వారందరూ నిర్భయంగా ఓటు హక్కును వినయోగించుకోవాలన్నారు. ఓట్కు ప్రాధాన్యతను తెలియజేస్తూ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎంపీడీవొ మాట్లాడుతూ ఓటు హక్కు పొందినప్పటి నుంచి ప్రతి ఎన్నికల్లో తమ ఓటు హక్కును ప్రతి ఒక్కరూ తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవడం తమ బాధ్యతగా భావించాలనిని పేర్కొన్నారు. ఈ క్రమంలో భాగంగా ఓటు మన హక్కు ఓటు లేదు హక్కు లేదు అన్న నినాదాలతో కూడిన ప్లకార్డులతో గ్రామ వీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు.అలాగే మండల పరిధిలోని పాదిరికుప్పం, కత్తెరపల్లి, డీఎం పురం, కేఎం పురం, టీకేఎం పేట, ఆర్కేవీవీ పేట గ్రామాల్లో విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి విజయకుమార్ ఈవొ కే.ఎన్ మణి. ఉప సర్పంచ్ శేషాద్రి.టి లక్ష్మీపతి, వేణుగోపాల్, కోటేశ్వరావు,ఉపాధ్యాయులు, రెన్యూసిబ్బంది పలువురు. పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కి తిరుపతి జిల్లా బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు ప్రదానం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ తిరుపతి జిల్లా- బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు అందుకున్నారు. గురువారం తిరుపతిలోని తుడా ఆఫీస్ పక్కన ఉన్న కచ్చాపి ఆడిటోరియంలో కేడర్‌లో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఎన్నికల సాధన అవార్డులను పరిగణనలోకి తీసుకున్నందుకు, సాధించిన విజయాలతో పాటు నామినేషన్ల కోసం ప్రధాన ఎన్నికల అధికారి, ఏపి, వెలగపూడి తిరుపతి జిల్లా నుండి 2023 ఎన్నికల అధికారులు ఒకరికి మాత్రమే ఎఇఆర్‌ఓ, కమీషనర్‌గా శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్ బాబు ఎంపికై ఉత్తమ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డును అందుకున్నారు. అవార్డు అందుకోవడం పట్ల కమిషనర్ ఎం.రమేష్ బాబుసంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవార్డు రావడానికి గల కారణం బిఎల్వోలు, సూపర్వైజర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు చేసిన కృషి అన్నారు. రాత్రి పగలు కష్టపడి పనిచేసినందుకు ఈ అవార్డు వచ్చిందని కమిషనర్ రమేష్‌బాబు అభిప్రాయపడ్డారు. అదే విధంగా శ్రీకాళహస్తి మున్సిపల్ ఆఫీసులో ఏ పని అయినా ఎక్కడ ఇబ్బందులు లేకుండా పని చేసుకుంటూ వెళ్తే నాకే కాదు నా కింద స్థాయి వాళ్లకు అందరికీ కూడా ఇలాంటి అవార్డులు అందుకునే అవకాశం ఉంటాదని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ అవార్డు వచ్చినందుకు పనిచేసిన తన తోటి సబ్ ఆర్డినేటర్లు అందరికీ మరొకసారి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ అవార్డు శ్రీకాళహస్తి పట్టణ పుర ప్రజలకి అంకితమని మున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్‌బాబు తెలియజేశారు.

అసలైన ప్రజాస్వామ్య పరిరక్షకుడు ఓటరు

- తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ యం.ఉమేష్ రావు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : లింగ, కుల, మత, ప్రాంతీయ వివక్ష లేని సమ సమాజ నిర్మాణం కోసం ఎన్నో ఉద్యమాలు చేసి ఆధునిక ప్రపంచంలోని ప్రతీ ఒక్క పౌర సమాజం సాధించుకున్న ప్రజాస్వామ్య వ్యవస్థకు గొప్ప అసలైన పరిరక్షకులు ఓటరు మహాశయులేనని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ యం.ఉమేష్ రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల మనోభావాలను ప్రతిబింబించే ప్రభుత్వానికి ఆహ్వానం పలకడంలో ఉపయోగపడే ఎన్నికల ప్రక్రియలో పాల్గొనడానికి అవసరమైన ఓటు హక్కును అర్హులైన ప్రజలు అందరూ వినియోగించుకోవాలని ఉమేష్ విజ్ఞప్తి చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశంగా కీర్తింపబడుతున్న భారతదేశంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడుతున్న నిజమైన కావలా దారు ఓటరు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జి.దశరథాచారి కొనియాడారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు కొత్తగా ఓటు హక్కు పొందిన యువతీ యువకులను ఎన్నికల ప్రక్రియ లోకి సాదరంగా ఆహ్వానం పలుకుతూ, వారిని దుశ్శాలువాతో ఘనంగా సన్మానించి ప్రజాస్వామ్య పరిరక్షణ లక్ష్యాన్ని విస్తరించవద్దని దశరథాచారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్లూరు సుబ్రహ్మణ్యం అలియాస్ బుజ్జి, ఇరవై రెండవ వార్డు అధ్యక్షుడు పూల శేఖర్, కార్మిక విభాగం తిరుపతి పార్లమెంటు నాయకులు బీమాల భాస్కర్, చింతగింజల సునీల్, రామచంద్రయ్య, మైనారిటీ విభాగం నాయకులు షేక్ రియాజ్, నూర్ మొహమ్మద్, బిసి విభాగం నాయకులు గోపి, శివ, వంశీ, ఉమామహేశ్వరి, నాజుని, గౌస్ బాషా, కాలేషా, అఫ్రోజ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జీ తెలుగులోవరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ భగవంత్కేసరి, డ్యాన్స్ రియాలిటీ షో సూపర్ జోడీ ప్రారంభం

విశాలాంధ్ర-తిరుపతి: థియేటర్లలో విడుదలై ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్న యాక్షన్ఎంటర్టైనర్ భగవంత్ కేసరి సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ఈ నెల 28వ తేదీన అందిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు ప్రేక్షకులను బుల్లితెర, వెండితెరపై అలరిస్తున్న తారలు తమ జోడీతోకలిసి జంటగా తమలోని ప్రతిభను నిరూపించుకునేందుకు సూపర్ జోడీవేదికను జీ తెలుగు అందిస్తోందన్నారు. నందమూరి బాలకృష్ణ హ్యాట్రిక్ హిట్ భగవంత్కేసరి 28వ తేది సాయంత్రం 5:30 గంటలకు మెగాప్రిన్స్ వరుణ్ తేజ్ ముఖ్య అతిథిగాసూపర్ జోడీప్రారంభం, ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు, జీతెలుగులో మాత్రమే ప్రసారమవుతుందన్నారు. సక్సెస్ఫుల్ నాన్ఫిక్షన్ షోలతో అలరించిన జీ తెలుగు ఈఆదివారం సెలబ్రిటీ డ్యాన్స్ రియాలిటీ షో సూపర్ జోడిని ప్రారంభిస్తోందనీ తెలిపారు. చాలా రోజుల విరామం తర్వాత ప్రముఖ యాంకర్ ఉదయ భాను జీతెలుగు సూపర్ జోడీ షోతో రీఎంట్రీ ఇవ్వనున్నారన్నారు. ఈ షోకి న్యాయనిర్ణేతలుగా ఎవర్గ్రీన్ నటి మీనా, ప్రముఖ కొరియోగ్రాఫర్ రఘుమాస్టర్, హీరోయిన్శ్రీదేవి విజయ్ కుమార్ వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా జీ తెలుగు 'బనావో బేటీకో షేర్' కాంటెస్ట్నినిర్వహించనుందన్నారు. ఈ పోటీలో విజేతలుగా నిలిచిన వారు సర్ప్రైజ్ గిఫ్ట్లు పొందుతారనీ వివరించారు.

మాంసాహార హెూటళ్లు ,దుకాణాలు మూసివేయాలి

---- మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ వెల్లడి ----

విశాలాంధ్ర – పలమనేరు : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణములో గల వివిధ చికెన్, మటన్, చేపలు, బార్స్ రెస్టారెంట్, హెూటళ్ళు దుకాణములు మరియు మాంసాహారం హెూటళ్ళు, దాబాలు రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా మూసివేయాలని మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.పలమనేరు పట్టణంలో గల చికెన్, మటన్, చేపలు, బార్స్, రెస్టారెంట్, హెూటల్స్ దుకాణములు మరియు మాంసాహార హెూటళ్ళు దాబాలు మొదలైన వాటి యజమానుల తేది: 26.01.2024 వారి యొక్క షాపులను మూసివేయాలని అట్లు పై ఉత్తర్వులను ఉల్లంఘించిన వారికి ప్రభుత్వాన్ని నిబంధనల మేరకు భారీ జరిమానా విధించబడుననీ తెలియజేశారు.

సీఎం జగన్ కు రుణపడి పోయాం

ప్రజాసంక్షేమ పాలనకు పెద్దపీట

: తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : ప్రజా సంక్షేమ పాలన అందిస్తూ.. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న సీఎం జగన్ కు ప్రజలుగా మనం రుణ పడిపోయామని తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. తిరిగి సీఎంగా జగన్ ను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. గురువారం తిరుచానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఆసరా 4వ విడత సంబరాలు ఆకాశాన్ని తాకాయి. ఇసుకేసినా రాలనంతగా మైదానం జనసంద్రంగా మారింది. తిరుపతి రూరల్ మండలంలోని 2,061మహిళా సంఘాల సభ్యులు విశేష సంఖ్యలో తరలివచ్చారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మోహిత్ రెడ్డికి మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. శ్రీ పద్మావతి అమ్మవారి పాదాల చెంత.. సాక్షాత్తు అమ్మవారు మీ రూపంలో ఈ సభకు తరలివచ్చినట్టుందని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మహిళలను ఉద్దేశించి అన్నారు. 4వ విడత వైఎస్సార్ ఆసరా రూ.24.09 కోట్ల నిధుల చెక్కును మహిళా సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడారు.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ.మేరకు మహిళా సంఘ సభ్యులకు వైఎస్సార్ ఆసరా పథకం అమలు చేస్తూ మాట నిలబెట్టుకున్నారని తెలిపారు. ఆసరా నిధులతో మహిళల్లో ఆర్థిక భరోసా కల్పించారని వెల్లడించారు. తిరుపతి రూరల్ మండలంలో ఇప్పటి వరకు రూ. రూ.94.55 కోట్ల నిధులు వైఎస్సార్ ఆసరా పథకం కింద పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ప్రతి గడపలో ఆర్థిక భరోసా కల్పించి.. మెరుగైన జీవన విధానానికి సీఎం జగన్మోహన్ రెడ్డి అడుగులు వేశారన్నారు. విద్యార్థి దశ నుంచి పండు ముదుసలి వరకు అన్ని వర్గాల వారు ప్రభుత్వ సంక్షేమ ఫలాలను పొందారన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు కలగా మిగిలిన పక్కా ఇళ్లను నిర్మించి చరిత్ర సృష్టించారన్నారు. ప్రతి పల్లె అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని తెలిపారు. సచివాలయం వ్యవస్థ తో ప్రజలకు ప్రభుత్వ పాలన చేరువైందన్నారు. వాలంటీర్ వ్యవస్థ ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకే చేరుస్తూ వారధిగా నిలుస్తున్నారని తెలిపారు. రైతులకు ఉపయుక్తమైన రైతు భరోసా కేంద్రం, ప్రజా రోగ్యానికి దోహదం చేసేలా ప్రభుత్వ ఆసుపత్రులను అందుబాటులోకి తెచ్చారని వివరించారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నియోజకవర్గ ప్రజలను సొంత కుటుంబంలా భావించి సేవలందించారని గుర్తు చేశారు. మా నాన్న అడుగు జాడల్లో నడుస్తూ.. ప్రజలకు నిరంతరంగా అందుబా టులో ఉంటూ సేవ చేస్తానని తెలిపారు. 2024 ఎన్నికల్లో తనను ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. అంతకుముందు స్వయం సహాయక సంఘ మహిళలు తమ అభిప్రాయాలను తెలియజేశారు. సీఎం జగన్ ను, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సేవలను ప్రశంసిం చారు. నేడు మా కుటుంబాల్లో వీరు వెలుగులు నింపారని కొనియా డారు. తిరుచానూరులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా వైఎస్ఆర్సీపీ జెండా ఆవిష్కరణ అత్యంత వేడుకగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి ఆలయం నుంచి జిల్లా పరిషత్ హైస్కూల్ వరకు ర్యాలీగా సాగారు. పంచాయతీ కార్యాలయంలో అభివృద్ధి, సంక్షేమం కు కేటాయించిన నిధుల తో కూడిన బోర్డ్ ను మోహిత్ రెడ్డి ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పార్టీ ప్రతినిధులు,ఎంపీపీ యశోద, సర్పంచ్ లు,ఎంపీటీసీ లు,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రంగుంట స్మశాన సర్వే కు స్పందన

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు ఈ విస్యమై 23-01-2024 వ తేదీన పుత్తూరు తహశీల్దారు జె.పరమేశ్వర్ అర్జీ ఇవ్వడం జరిగింది విశాలాంధ్ర.దిన పత్రికలలో కథనాలు శీర్షికలతో రావడంతో గురువారం ఉదయం సచివాలయం సర్వేయర్, వి.ఆర్.ఓ లతో కలిసి రంగుంట యానాదులు స్మశాన సర్వే చేయడం జరిగింది.ఈకార్యక్రమంలో దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై.నందయ్య మాట్లాడుతూ,గత డెబ్బై సంవత్సరాలుగా తడుకు లెక్క దాకలలో సర్వే నంబర్ 272/2 లో స్మశానం ఏర్పాటు చేసుకొని,వినియోగించుకుంటున్నారు. రంగుంట యానాదులు అక్కడే స్మశానానికి ఏర్పాటు చేసి, హద్దు రాళ్ళను ఏర్పాటు చేయాలని, జస్టిస్ పున్నయ్య జి.ఓ లను అమలు చేయాలని స్మశానం విముక్తి కల్పించాలని పేర్కొన్నారు.సర్వేకు సహకరించిన,పుత్తూరు తహశీల్దార్ జె.పరమేశ్వర్ విశాలాంధ్ర,దిన పత్రికలో విలేకరులకు పి.పడవేటయ్యకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ విశ్యమై సర్వేయర్ మణికంఠ,వి.ఆర్.ఓ సాయి ప్రసాద్ స్పందిస్తూ,ఈ నివేదికను తహశీల్దార్ వారికి ఇచ్చి,స్మశానం ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోసుశీల ,యం.గిరి, బాలయ్య,కన్నెమ్మ,నాగరాజు, లక్ష్మమ్మ,నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ నరసింహ స్వామికి పౌర్ణమి పూజలు

విశాలాంధ్ర - పులిచెర్ల-కల్లూరు:-పులిచెర్ల మండలం దేవళంపేట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో గురువారం పౌర్ణమి పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో ఉదయం స్వామివారికి అభిషేకం నిర్వ హించి ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారికి అర్చనలు, పూజలు జరిపి నైవేద్యం సమర్పించి మహా మంగళహారతి గావించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు ఆలయ ప్రధాన అర్చకులు అనంత కుమారాచార్యులు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఉభయ దారులుగా అయ్యావాండ్లపల్లి కు చెందిన అయ్యా వెంకట రెడ్డప్ప కుటుంబ సభ్యులు వ్యవహరించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

ఓటు ద్వారా ప్రజాస్వామ్య విలువలను కాపాడుదాం

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు:-ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్య విలువలను కాపాడుదామని తహశీల్దార్ శేషగిరిరావు ,ఎంపీడీవో రాజశేఖర్ బాబు అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు, పులిచెర్ల ,ఎల్లంకి వారి పల్లె లో గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ మాట్లాడుతూ యువత ఓటు హక్కును వినియోగించుకుని రాజ్యాంగాన్ని గౌరవించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగిం చుకోవాలని అన్నారు. పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైనదని ఈ ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాణి,ఎంఈఓ సిద్దరామయ్య, పోకల తాతయ్య, ప్రిన్సిపాల్ తులసిరామ్, ఎన్ ఎస్ పి ఓ అశోక్ కుమార్ , రెవెన్యూ సిబ్బంది,,ఉపాధ్యాయులు విద్యార్థులు, పాల్గొన్నారు.

టీటీడీ ఆధీనంలోకి రాజనాలబండ శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి, శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి ఆలయం

విశాలాంధ్ర – చిత్తూరు : చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలం వెంగలపల్లి గ్రామంలోని రాజనాలబండ శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి మరియు శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి ఆలయాన్ని గురువారం టీటీడీ ఆధీనంలోకి తీసుకుంది. ఈ మేరకు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ ఏకాంబరం ఆలయ పత్రాలను టీటీడీ డిప్యూటీ ఈవో శ్రీమతి శాంతికి అందజేశారు. ఈ ఆలయాన్ని పుంగనూరు గ్రూపు ఆలయాల పరిధిలోకి తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో టీటీడీ డిప్యూటీ ఈవో జనరల్ శివప్రసాద్, సిఏవో వెంకటరమణ, ఏఈవోలు మునిక్రిష్ణారెడ్డి, మణి, తహసీల్దార్ లలిత, టెంపుల్ ఇన్స్పెక్టర్ మునీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వైసీపీ మైనారిటీ నాయకులు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి టీడీపీలో వైసీపీ మైనారిటీ నాయకులు చేరారు. గురువారం బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ మైనారిటీ నాయకులు తహలిల్, వారి మిత్ర బృందం మోహన్, కద్దిర్, గోపి,శమీర్, హేమంత్, రాజీల్ టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి బొజ్జల సుధీర్ రెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు తహలిల్ మాట్లాడుతూ టీడీపీలో చేరడం చాలా సంతోషం గా ఉందన్నారు. గోపాలన్న పాలన మల్లి రావాలని దానికోసం శక్తీవంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బషీర్, దసరాధచారి, చెంచయ్య నాయుడు, రవీంద్ర రెడ్డి, షాకీర్ అల్లీ, జిలాని బాషా, షఫీ, కాద్దర్, చాన్ బాషా, కరీం, అస్మాత్, మీర్జా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు విద్యార్థినులకు జాతీయ బాలిక దినోత్సవ ప్రాముఖ్యత బాలిక విద్య పౌష్టిక ఆహారం ఆరోగ్యం మహిళా సాధికారిక లింగ సమానత్వం ఆవశ్యకత గురించి సిడిపిఓ కసిరెడ్డి పద్మజ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు బాలిక విద్య ప్రాముఖ్యత ఉదాహరణలతో చక్కగా వివరించారు పౌష్టికాహారం ప్రాముఖ్యత జీవితంలో ఎలా ఉంటుంది అన్న విషయాలు చక్కగా వివరించారు. తల్లిదండ్రులను గౌరవించవలసిన బాధ్యత గురువుల మాటలను పాటించవలసిన ఆవశ్యకత గురించి వివరించారు కాలేజ్ ప్రిన్సిపల్ ఎ. రఘుపతి మాట్లాడుతూ మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అమలు పరుస్తున్న కార్యక్రమాల గురించి బాలికలకు వివరించారు బాలిక విద్య ప్రాముఖ్యత గురించి బాల్యవివాహాలు వలన కలిగే నష్టాలు గురించి చెప్పారు పుత్తూరు వాణి మాట్లాడుతూ రక్తహీనత లేకుండా ఆరోగ్యంగా ఉండడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు తదుపరి ర్యాలీ నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు చంద్రశేఖర్, సుజాతమ్మ ,జ్యోతి ఐసిడిఎస్ సూపర్వైజర్స్ మరియు అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగినది.

దేవాలయంలో పూజలు నిరాకరించడం అప్రజా స్వామికం

విశాలాంధ్ర - పలమనేరు : గ్రామానికి చెందిన దేవాలయములో పూజలు చేయకుండా నిరాకరించడం అప్రజా స్వామికమని జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా నాయకులు డివి మునిరత్నం, వేలాయుధం పేర్కొన్నారు. అందులో భాగంగా గురువారం జరిగిన సంఘటనపై పి .ఒడ్డూరు గ్రామానికి మానవ హక్కుల బృందం సందర్శించి గ్రామస్తులతో జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఏ గ్రామంలో అయినా దేవాలయం, స్కూలు, ఆసుపత్రి, గ్రంథాలయం, త్రాగునీరు బోర్లు గ్రామానికి చెందిన ఆస్తులని వీటిపై పెత్తనం చెలాయించే అధికారం ఎవరికి లేదనే విషయం తెలుసుకోవాలన్నారు. గ్రామస్తులు ఎవరు పూజ చేయాలన్నా నలుగురు గ్రామ పెద్దలు అనుమతులు తీసుకొని కార్యక్రమాలు చేయాలంటే ఒకరు ఒప్పుకోవడం మరొకరు నిరాకరించడం చేస్తుండడంతో భక్తులు ఇబ్బందులు పడడం భావ్యం కాదన్నారు. ఈ విషయం రెండు రోజుల నుండి సోషల్ మీడియాలో, పత్రికల్లో వస్తున్నప్పటికీ ఇప్పటివరకు అధికారులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. పార్థసారథి మాట్లాడుతూ గ్రామస్తులు దేవాలయంలో ఎప్పుడు పూజలు చేయాలన్నా పూజారి అందుబాటులో ఉండాలని ఆయనే పెద్దలు అనుమతి తీసుకోమనడం సరి కాదన్నారు. అధికారులు స్పందించి గ్రామస్తుల్లో ఉన్న అసమానతలు తొలగించి దేవాలయములో పూజలు సవ్యంగా జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు.

భక్తులకు సేవ చేస్తే

భగవంతుడికి చేసినట్టే

- ఎస్ఎల్ఎస్ఎంపిసి సీఈవో శేషశైలేంద్ర

- గణతంత్ర దినోత్సవం సందర్భంగా 137 మంది సిబ్బందికి ప్రశంసాపత్రాలు

విశాలాంధ్ర - తిరుపతి: తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులను భగవంతుడితో సమానంగా చూడాలని, వారితో గౌరవ మర్యాదలతో వ్యవహరించి మెరుగైన సేవలు అందించాలని శ్రీ లక్ష్మీ శ్రీనివాస మ్యాన్ పవర్ కార్పొరేషన్(ఎస్ఎల్ఎస్ఎంపిసి) సీఈవో శ్రీ శేషశైలేంద్ర కోరారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని టీటీడీ, స్విమ్స్‌లోని వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలందించిన 137 మంది సిబ్బందికి గురువారం తిరుపతిలోని శ్వేత భవనంలో ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన శ్రీ శేషశైలేంద్ర మాట్లాడుతూ టీటీడీలోని వివిధ సొసైటీల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు మెరుగైన వేతనం ఇతర సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. అప్పటి ఈవో జవహర్ రెడ్డి, ప్రస్తుత ఈవో ఎవి.ధర్మారెడ్డి ప్రత్యేక శ్రద్ధతో కార్పొరేషన్ ఉద్యోగులకు మేలు చేసేందుకు మార్గదర్శకాలు రూపొందించినట్లు తెలిపారు. ఉద్యోగులకు చట్టబద్దంగా అన్ని ప్రయోజనాలు కల్పించామని తెలియజేశారు. కార్పొరేషన్‌లో దాదాపు 6800 మంది ఉద్యోగులు ఉన్నారని, టీటీడీ ఉన్నంతవరకు ఈ సంస్థ ఉంటుందని వివరించారు. కార్పొరేషన్ ఉద్యోగులు నిబద్ధతతో, మరింత బాధ్యతగా పనిచేయాలని ఆయన కోరారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన టీటీడీ ముఖ్య ప్రజాసంబంధాల అధికారి డా.టి.రవి మాట్లాడుతూ టీటీడీలో ఉద్యోగం చేయడం పూర్వజన్మ సుకృతమని, కార్పొరేషన్ ఉద్యోగులు మరింత అంకితభావంతో, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని కోరారు. టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డి చొరవ తీసుకుని అడగకుండానే కార్పొరేషన్ ఉద్యోగులకు వేతన పెంపుతోపాటు అనేక ప్రయోజనాలు కల్పించారని తెలియజేశారు. ఇటీవల కార్పొరేషన్ ఆధ్వర్యంలో అర్హత పరీక్షలు, ఇంటర్వ్యూలు నిర్వహించి ప్రతిభగలవారిని ఎంపిక చేశారని, సంస్థ అభివృద్ధిపథంలో నడిచేందుకు ఉద్యోగులు తమవంతు సహకారం అందించాలని కోరారు. శ్వేత డైరెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ రెగ్యులర్ ఉద్యోగులతోపాటు కార్పొరేషన్ ఉద్యోగులకు కూడా నైపుణ్యాలు పెంచేందుకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి టీటీడీ ఎపిఆర్వో కుమారి పి.నీలిమ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. కార్పొరేషన్ డెప్యూటీ జనరల్ మేనేజర్ మణెమ్మ, స్విమ్స్ జిఎంబాబు,సూపరింటెండెంట్‌జ్యోతి,కార్పొరేషన్‌సిబ్బంది పాల్గొన్నారు.

రా కదలిరా సభ ప్రాంగాన్ని పరిశీలించిన టిడిపి నేతలు

విశాలాంధ్ర - పుంగనూరు: అన్నమయ్య జిల్లా పీలేరులో ఈనెల 27న టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరుగు రా కదలిరా కార్యక్రమం ఏర్పాట్లలో భాగంగా సభా ప్రాంతాన్ని పీలేరు టిడిపి ఇన్చార్జ్ నల్లారి కిషోర్ కుమార్ తో కలిసి రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి సోముల సురేష్ రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడు ఆసూరి బాలాజీ రాయల్ గురువారం రోజున పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభ ఏర్పాట్లు దాదాపు పూర్తి కావడం జరిగిందని ఇటువంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక ఏర్పట్లు చేయడం జరిగిందని తెలియజేశారు 27న జరుగు రా కదలిరా కార్యక్రమాన్ని టిడిపి పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘ నేతలు స్వచ్ఛందంగా ప్రజలు తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు 2024 ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని పార్టీ నేతలకు జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు దిశ నిర్దేశం చేయడం జరుగుతుందని తద్వారా పార్టీ బలోపేతం కోసం ప్రతి టిడిపి సైన్యం పనిచేయడానికి అవకాశం ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో కొల్లూరి ఇందుశేఖర్ రఘు హరి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్ నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

- పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర - సోమల : సోమల మండల కేంద్రంలో కొత్తగా 40లక్షల రూ. ఎం.పి.నిధులు తో నిర్మితమవుతున్న బస్టాండ్ పనులను జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు, యువ నాయకులు పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమలలో త్వరితగతిన బస్టాండ్ పనులను పూర్తిచేయాలని కాంట్రాక్టర్లు, అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రాజేశ్వరి రమణ, వెంకట్ రెడ్డి, మసూద్ భాషా, ఎంపీటీసీ సభ్యులు నాగభూషణ్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీరాములు, సోషల్ మీడియా సభ్యులు ఐలా సూరి, షేక్ బాషా మైనార్టీ యూత్ నాయకులు షావలి, ఫయాజ్, ఇంతియాజ్ అధికారులు ఏఈ మహేం దర్ రెడ్డి, ఆనంద్ ,చిన్నపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ వెంటనే ప్రకటించాలి

విశాలాంధ్ర - కార్వేటినగరం :ఎస్టియు రాష్ట్రవ్యాప్తంగా పాఠశాల విద్యాశాఖలో ఖాళీగా ఉన్న 20 వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి వెంటనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని తద్వారా నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థులకు న్యాయం చేయాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్టియు రాష్ట్ర నేతలు గాజుల నాగేశ్వరరావు, హేమచంద్రారెడ్డిలు డిమాండ్ చేశారు. కార్వేటి నగరంలో ని మెయిన్ స్కూల్లో గురువారం జరిగిన ఎస్టియు కౌన్సిల్ టీచర్ల సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు జీవో 117 ద్వారా ఉపాధ్యాయ పోస్టులను రద్దు చేయడం అన్యాయమన్నారు.రాష్ట్రంలో నాలుగు వేలకు పైగా ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉన్నాయన్నారు. విద్యా ప్రమాణాల పెంపునకు ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేయాలన్నారు బదిలీలు పొంది రిలీవర్ లేక చాలామంది ఉపాధ్యాయులు పాత పాఠశాలల్లోనే కొనసాగుతూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు రాష్ట్రంలోని 164 ఆదర్శ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు జీరో వన్ జీరో హెడ్ కింద జీతాలు అమలు చేసి పాఠశాల విద్యాశాఖలో విలీనం చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు గత జులై నుండి వేతన సవరణ కొరకు పిఆర్సి కమిటీ చైర్మ న్ గా సీనియర్ ఐఏఎస్ అధికారి మన్మోహన్ సింగ్ ను నియమించి నెలలు గడుస్తున్నా బాధ్యతలు తీసుకోకపోవడం ప్రభుత్వ వైఖరికి నిదర్శనం అన్నారు. 30% మధ్యంతర భృతిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. పిఎఫ్, ఏపీ.జి.ఎల్ .ఐ, ఈ ఎల్ ఎన్ క్యాష్ మెంట్, గ్రా ట్యుటి,పెన్షన్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశ అనంతరం కార్వేటినగరం మండల ఎస్ టి యు శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా, మండల నాయకులు పవన్ కుమార్ రెడ్డి ,కటారి మోహన్, యువరాజు నాగేంద్ర రాజు, రంజిత్ కుమార్, ఆటు కారు చంద్రశేఖర్ కార్తిక్,న్యామతుల్లా ఎన్ ఆర్ ఎస్ యాదవ్, బొబ్బిలి రెడ్డి, వెంకటేష్, పయని తదితరులు పాల్గొన్నారు.

---- ఆర్ అండ్ బి సర్వేల పై ----

4 గ్రామాల ప్రజలు అసంతృప్తి

భూములు కోల్పోతున్న రైతన్నలకు తెలియకుండా చేసిన సర్వే పట్ల ఆవేదన



విశాలాంధ్ర -చిత్తూరు : బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని బైరెడ్డిపల్లి బైపాస్ అంశం అంటేనే రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బైపాస్ నిర్మాణం కొరకు సర్వే చేపట్టినప్పటి నుండే 4 గ్రామాలకు సంబంధించిన రైతన్నలు గుర్రుమని అగ్గిమీద గుగ్గిలం అయిపోతున్నారు. రైతన్నలకు తెలియకుండానే సర్వే చేపట్టి, సర్వే రిపోర్ట్ ఉన్నత అధికారులకు చేరవేయడంలో ఆర్ అండ్ బి సిబ్బంది మొదటి నుండే దిట్టగా వ్యవహరించిదని రైతన్నల ఆవేదన. తీరా సీన్ లో కట్ చేస్తే బైపాస్ బైరెడ్డిపల్లి గ్రామానికి దక్షణ వైపు వెళ్తున్న విషియం రైతులకు క్షేత్ర స్థాయిలో పర్యటించి,భూములు పోతున్న రైతన్నలకు ఆర్ అండ్ బి సిబ్బంది చెప్పడంలో పెయిలూర్ అయ్యింది. బైరెడ్డిపల్లి గ్రామా నికి 6 కిలోమీటర్లు బైపాస్ మంజూరు కాబడింటే కేవలం 2 కిలోమీ టర్లు మాత్రమే సర్వే చేయడం ఏమిటి...??? జాతీయ రహదారి నుండి 150 మీటర్లు దూరం లో బైపాస్ నిర్మాణం చేపట్టడం ఏమిటి..??? 500 సంవత్సరాల కాలం నాటి దేవాలయం,బీసీ హాస్టల్, ఒక పాటశాల, నిరుపేద కుటుంభానికి చెందిన గృహం, బైరెడ్డిపల్లి బాట గంగమ్మ అనుకోని,గ్రామాన్ని అనుకోని ఉన్న విలువైన భూములు,4 గ్రామాలకు చెందిన రైతన్నలకు పుష్కలంగా పండే పంటలు, ఉపాధి కోసం నిర్మించుకున్న పరిశ్రమలు మీదగా బైపాస్ వేయడం వెనుక దాగినఉన్న రహస్య ఏమిటి ఇలా అనేక కోణాల్లో భూములు పోతున్న రైతన్నలు ఆలోచించి, బైపాస్ సర్వే పై సర్వత్రం వ్యతిరేకించారు. భూములు కోల్పోతున్న రైతన్నలను స్థానిక తహశీల్దార్ కార్యాలయంకు పిలిపించి అభిప్రాయ సేకరణ చేపట్టారు. ఆర్ అండ్ బి సర్వేను వ్యతిరేకించి అభిప్రాయాలు జేసికి తెలియజేసారు. ప్రజలు చెప్పిన విషియాల పట్ల ఆలోచించి మళ్ళీ ఆర్ అండ్ బి వాళ్ళను సర్వే చేపట్టమని చెప్పి,రాళ్లు నాటించండిని ఆదేశాలు జారీ చేశారు. అదే క్రమంలో గురువారం ఉదయం 10.00 గంటల ప్రాంతంలో ఆర్ అండ్ బి సిబ్బంది బాధిత రైతన్న సమక్షంలో సర్వే చేపట్టి హద్దులు నాటారు.ఈ సందర్భంగా స్థానిక గ్రామ వాసి కృష్ణవేనిజయకుమార్ తయుడు సాయి మాట్లాడుతూ బైపాస్ అంశంలో చాలా లోపాలు ఉన్నాయి. బాధిత రైతన్నల అబిప్రాయ సేకరణ లేకుండా సర్వే చేప ట్టారు.6 కిలోమీటర్లు బైపాస్ సౌకర్యాన్ని విస్మరించి 2 కిలోమీటర్లు కుదించడం ఎంత వరకు సమంజం. మేజర్ పంచాయతీ,దిన దిన అభివృద్ధి చెందుతున్న గ్రామం, చరిత్ర కలిగిన పురాతన దేవాలయాలు, హాస్టల్స్ ,స్కూల్స్ తొలగించి బైపాస్ వేయాల్సిన అవసరం లేదు. ఈ సర్వేకు మేము అనుకూలంగా లేదు, ఎంతో మంది పేదోళ్ల జీవితాలకు ఆటంకం కలిగేవిధంగా బైపాస్ వేయమని ఎవ్వరు సిద్దంగాలేరని తెలిపారు.మరి కొంత మంది ప్రజలు ఉత్తరం వైపు మొదట ఆలోచన అనుకొన్నారు కదా ఉత్తరం వైపే బైపాస్ వేయాలని తెలిపారు. ఉత్తరం వైపు వేస్తే ప్రజలకు తక్కువ నష్టం చేకూరుతుందని తెలుపారు. అధికా రులు బాగా గుర్తించాల్సిన అంశాలు ఉన్నాయి... పలమనేరు,బంగారు పాళ్యం వంటి చోట ఒక్కసారి బైపాస్ ను పరిశీలించండి. రెండు చోట్ల రెండు కిలోమీటర్లు దూరం బైపాస్ నిర్మాణాలు చేపట్టారు. ఎందుకంటే జనాభా పెరుగుతున్నది.గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయి. దక్షిణం వైపు సర్వే వద్దు ఉత్తరం వైపే ముద్దు అంటున్నారు.ఈ కార్యక్రమంలో వి ఆర్ ఓ రాజేష్, వి ఆర్ ఏ వినయ్, ఆర్ అండ్ బి సిబ్బంది, సాయి,శేషన్న,4 గ్రామాల బాధిత రైతన్నలు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో జగన్ ప్రభుత్వం వైఫల్యం

---- మాజీ ఎంపీ చింతామోహన్ ----

విశాలాంధ్ర- సత్యవేడు: అన్ని రంగాల్లోనూ జగన్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని తిరుపతి మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ చింతా మోహన్ విమర్శించారు. గురువారం సత్యవేడు మండలం మదనంబేడు దళితవాడలో మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి కార్యక్రమాన్ని నిర్వహిం చారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీ చింతామోహన్ మీడియాతో మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం దళితులకు పూర్తి వ్యతిరేకంగా పరిపాలన కొనసాగిస్తూ వారిని అణగదొక్కు తోందని ఆరోపించారు.తద్వారా ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో దళితుల ఆత్మస్థైర్యం దెబ్బతి ందన్నారు.కాంగ్రెస్ పార్టీని ఓడించి తమ కాళ్ళను తామే నరుక్కున్నా మన్న భావనలో దళితులు ఉన్నారని ఆయన గుర్తు చేశారు.కోడి కత్తి శీను నుంచి డాక్టర్ సుధాకర్ వరకు దళితులను మానసికంగా హింసించి ఇబ్బం దులకు గురి చేసిన విషయాన్ని ప్రస్తావిం చారు.లేని కోడి కత్తిని సృష్టించి,కోడి కత్తి డ్రామాలాడి ఒక దళితుడిని ఐదేళ్లుగా జైల్లో నిర్బంధించారని,మాస్కులు ఇవ్వలేదని అడిగిన పాపానికి డాక్టర్ సుధాకర్ ను హింసించి ఆత్మహత్యాకు పాల్పడేలా చేశారని ఘాటుగా విమర్శించారు. కోడి కత్తి శీను డ్రామా సీనులో కోడి కత్తే లేదని,ఇది ఆయనే పొడుచుకుని ఆడిన పెద్ద డ్రామా అని ఆరోపించారు. హైసె క్యూరిటీ ఉన్న వైజాగ్ ఎయిర్ పోర్ట్ లోకి కోడి కత్తులు ఎలా వస్తాయని ప్రశ్నించారు. .ఇదంతా వైసిపిలోని ప్రస్తుత ఓ మంత్రి ఆడించిన జగన్నాటకమన్నారు .జగన్ ప్రభుత్వం పూర్తిగా దళిత వ్యతిరేకి అని ధ్వజమెత్తరు.రానున్న ఎన్నికల్లో వైసిపి ఓటమి చవిచూడడం తప్పదన్నారు.ఆదానికి అప్పనంగా పోర్టు అప్పగించి రూ. 600 కోట్లు దోచుకున్నారని జగన్ సొంత చెల్లెలు షర్మిలమ్మ చెబుతున్నా, జగన్ సమాధానం ఇవ్వక పోవడం ఏమిటని ప్రశ్నించారు అంతకు మునుపు మాజీ ఎంపీ చింతామోహన్ ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పురుషోత్తం, రాజేంద్ర నాయుడు, బాలాజీ నాయుడు,బాలాజీ, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

విశ్రాంత ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలి

రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం డిమాండ్

విశాలాంధ్ర - పలమనేరు : విశ్రాంతి ఉద్యోగుల దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల పలమనేరు తాలూకా సంఘం డిమాండ్ చేశారు అందులో భాగంగా గురువారం పట్టణంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలమనేరు తాలూకా విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు మనోహర్ రెడ్డి, వెంకటకృష్ణ లు మాట్లడుతూ....11వ పి.ఆర్.సి.లో ది. 01-01-2022 నుండి తగ్గించిన అడిషినల్ క్వాంటీంను తిరిగి యధావిధిగా అంతకు ముందు ఇస్తున్నట్లు 70 సం? లు నిండిన వారికి 10%, 75 సం?లు నిండిన వారికి 15% కు పునరుద్ధరించవలసినదిగా డిమాండ్ చేశారు . అలాగే పెండింగ్లో ఉన్న డి.ఆర్. బకాయిలను వెంటనే విడుదల చేయాలనీ,11వ పి.ఆర్.సి. ఎరియర్స్ వెంటనే చెల్లించాలి,హెల్త్ కార్డుద్వారా అన్ని వ్యాధులకు అన్ని గుర్తింపు పొందిన హాస్పిటల్స్లో వైద్యము అందించాలి,మెడికల్ రీఇంబర్సుమెంటు పరిధి 2 లక్షల నుండి 5 లక్షలకు పెంచాలనీ తదితర డిమాండ్లతో ధర్నా నిర్వహించారు ఈ ధర్నాకు పలమనేరు ఎన్జీవో సంఘం తాలూకా అధ్యక్షులు ఆనందబాబు మద్దతు తెలిపారు ఇంకా కార్యక్రమంలో రత్నారెడ్డి సుబ్రమణ్యం పిల్లై నరసింహులు కృష్ణమూర్తి, విజయ్ కుమార్, శేఖర్, కన్నయ్య, నాగభూషణం, పాపయ్య, రాజారెడ్డి, మురళీధర్ , పొన్నుమడి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఓటర్ల దినోత్సవం

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లోని కందూరు గ్రామ పంచాయతీలో 25.01.2024 వతేది ఓటర్లు దినోత్సవం సందర్భంగా సర్పంచ్ మసూద్ యాడ్ ఆధ్వర్యంలో ఓటర్లు కు ముగ్గులు పోటీలను నిర్వహించారు. అలాగే సీనియర్ సిటిజన్ లు మల్లికార్జున (హిందీ పండిత్) వయసు 91 సం..లు మరియు సయ్యద్ బాషా (ఎక్స్ ఆర్మీ) లకు సన్మానం చేయడం జరిగింది. ముగ్గులు పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులును అందజేశారు. ఈ కార్యక్రమంలో రామ నారాయణ, నాగేంద్ర, విఆర్వో శ్రీనివాసులు, ప్రాధానోపాధ్యా యులు వెంకట రెడ్డి మరియు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య విద్యాసంస్థలపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: అభం శుభం తెలియని బాలుడి ప్రాణాలు బలిగొన్న శ్రీచైతన్య విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి గురవయ్య డిమాండ్ చేశారు. శ్రీచైతన్య స్కూల్ వ్యాన్ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఎంఎంసీ కండ్రిగ కి చెందిన హేమాద్రి అనే రెండేళ్ల బాలుడు మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా చైతన్య స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శ్రీకాళ హస్తి ఎంఈవో భువనేశ్వరికి వినతిపత్రం అందజేశారు. శ్రీ చైతన్య స్కూల్ వ్యాన్ కి ఎఫ్ సి ఉందో లేదో కూడా అనుమానాలు ఉన్నా యన్నారు. వ్యాన్ డ్రైవర్ తో పాటు పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న శ్రీచైతన్య విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలనీ వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా బాలుడి కుటుంబానికి అన్ని విధాల న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సురేష్, గురు ప్రసాద్, శివ సాయి, వెంకటాద్రి, కుమార్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల పోరాటానికి జనసేన సంఘీభావం

- జనసేన శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్ఛార్జి వినుత కోటా

విశాలాంధ్ర - శ్రీకాళమస్తి : ఏపీ ల్యాండ్ టైటలింగ్ ఆక్ట్ -2023 పై న్యాయ వాదుల పోరాటానికి జనసేన పార్టీ సంఘీభావం తెలిపింది. ప్రజా వ్యతిరేక చట్టం అయిన ఏపీ ల్యాండ్ టైటలింగ్ ఆక్ట్ -2023 ని వెంటనే రద్దు చేయాలని న్యాయవాదులు 18వ రోజు చేస్తున్న రిలే నిరాహారదీక్ష కు గురువారం శ్రీకాళహస్తి నియో జకవర్గ ఇన్ఛార్జి వినుత కోటా సంఘీభావం తెలిపారు. అనం తరం తిరుపతి కోర్ట్ వద్ద జనసేన పార్టీ లీగల్ సెల్ కి చెందిన న్యా యవాదులు దీక్షలో పాల్గొన్నారు. వారికి పూలమాల వేసి, దుస్సాలు వతో సన్మానించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వినుత మాట్లాడుతూ ఈ చీకటి చట్టాన్ని మొదటగా వ్యతిరేకించి సంఘీ భావం తెలిపిన వ్యక్తి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మాత్ర మేనని తెలిపారు. జనసేన ఉమ్మడి ప్రభుత్వంలో ఇలాంటి చట్టాలు రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు దండి రాఘవయ్య, రవి కుమార్ రెడ్డి, వాకాటి బాలాజీ, జ్యోతి రామ్, పేట చిరంజీవి, నగరం భాస్కర బాబు, హేమంత్ గౌడ్, గురవయ్య, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య సమాజంలో స్వేచ్ఛ స్వాతంత్ర భావనను సృష్టించడానికి

ఓటింగ్ కీలకం: తహసిల్దార్

విశాలాంధ్ర- సత్యవేడు: ప్రజాస్వామ్య సమాజంలో స్వేచ్ఛ, స్వాతంత్ర భావనను సృష్టించడానికి ఓటింగ్ కీలకమని సత్యవేడు తహసిల్దార్ షేక్ జరీన అన్నారు.గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు తహసిల్దార్ షేక్ జరీన అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథులుగా ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంఈఓ రవి,ఎంఈఓ 2 ఉష తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తహసిల్దార్ షేక్ జరీన మాట్లాడుతూ సరైన నాయకత్వాన్ని ఎన్నుకోవడానికి,తమ దేశం ఎలా నడుస్తుందో చెప్పడానికి ఓటింగ్ ఒక ముఖ్యమైన మార్గము అన్నారు.ఓటు వేయడం హక్కు మాత్రమే కాదు అది అందరి బాధ్యత అని ఆమె గుర్తు చేశారు.ముఖ్యంగా ప్రజాస్వామ్యం పరిడిల్లడానికి ఓటు మూల స్తంభం అన్నారు.ఓటుకు ఎంత పవర్ ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు అన్నారు.పౌరుల ఓట్లు మాత్రమే స్థానిక,ప్రాంతీయ,జాతీయ స్థాయిలో ఎవరు అధికారాన్ని చేపట్టాలో నిర్ణయిస్తాయని ఆమె స్పష్టం చేశారు.తద్వారా దేశం విధానాలు,దిశను నిర్దేశిస్తాయన్నారు.కాలానుగుణంగా జనాభా అవసరాలు, ఆకాం క్షలు మారుతున్న నేపథ్యంలో దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో యువత ఓటింగ్ మరింత ముఖ్యంగా మారిం దన్నారు. అందుకే యువతరం ఓటింగ్ ప్రక్రియలో పాల్గొనేలా,దేశ నిర్మాణంలో భాగస్వాములు అయ్యేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని 2011 నుంచి ప్రతి ఏడాది జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలను జరుపుకుంటున్నట్టు ఆమె గుర్తు చేశారు. తదనంతరం జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్క రించుకొని స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సీనియర్ సిటిజన్స్ జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాల ప్రధాన ఆచార్యులు శ్రీనివాసులు, అధ్యాపకులు దండపాణి,రెవెన్యూ గ్రామ సేవకులు కమలమ్మ తదితరులకు రెవెన్యూ అధికారులు సాలువ కప్పి ఘనంగా సత్కరించారు.ఈ నేపథ్యంలోనే స్థానిక తహసిల్దార్ షేక్ జరీనాను రెవెన్యూ సిబ్బంది పూల మాలతో సత్కరించారు. అనంతరం ఓటు ప్రాధాన్యతపై నినాదాలు చేస్తూ విద్యార్థులతో పట్టణ ంలో ర్యాలీ నిర్వహించారు.ఈ నేపథ్యంలోనే ఆర్టీసీ బస్టాండ్ వద్ద అధికారుల ఆధ్వ ర్యంలో విద్యార్థులు మానవహారం ఏర్పడ్డారు.బలమైన ప్రజాస్వామ్యం కోసం ఎన్నికల అక్షరాస్యత, భవిష్యత్తు ఓటర్లకు సాధికారత,ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకో వాలని విద్యార్థులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డిటి రవిచంద్రబాబు, ఆర్ ఐ కిరణ్ కుమార్,ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ సురేష్, వీఆర్వోలు శేఖర్,రమేష్,నాగార్జున,కంప్యూటర్ డేటా ఎంట్రీ ఆపరేటర్లు సుధాకర్,మాధవి,దాసు డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ పరంధాం,బిజెపి నాయకులు మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతిలో 'మహా హెచ్ డీ ప్లస్ సిమెంట్' ప్రారంభం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఐ ఎస్ ఓ 9001 – 2015 సర్టిఫికెట్ కలిగి,దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద సిమెంట్ కంపెనీలలో ఒకటైన మహా సిమెంట్ తిరుపతిలో మహా హెచ్ డీ ప్లస్ సిమెంట్ ని ప్రారంభించింది. ఈ సందర్భంగా మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్. సాంబశివరావు మాట్లాడుతూ రాయలసీమ మార్కెట్ కోసం తిరుపతిలో మహా సిమెంట్ మహా హెచ్ డీ ప్లస్‌ని ప్రారంభించడం గర్వంగా ఉందన్నారు. బలం, మన్నిక, రూపకల్పనకు ఇది పర్యాయపదం అన్నారు. మహా హెచ్ డీ ప్లస్ సిమెంట్ పరిశ్రమలో ఒక కొత్త ప్రమాణాన్ని సెట్ చేస్తుందన్నారు.అసమానమైన బలం,మన్నిక, డిజైను అందిస్తోందని చెప్పారు. దూకుడు వాతావరణంలో ఇది అత్యంత ప్రభావవంతంగా ఉంటుందన్నారు. అన్ని రకాల నిర్మాణ పనులకు ఇది అనువైన ఎంపిక అవుతుందన్నారు.నివాస భవనాలు, వాణిజ్య, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఇది ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు. హైదరాబాద్ లో మై హోమ్ గ్రూప్ ప్రధాన కార్యాలయం కలదన్నారు. ఈ గ్రూప్ సిమెంట్, రియల్ ఎస్టేట్ నిర్మాణం,పవర్, మీడియా,ఎడ్యుకేషన్లో ఆసక్తి ఉన్న అతిపెద్ద వ్యాపార సమ్మేళనం అన్నారు. మూడు దశాబ్దాలకు పైగా నిర్మించిన బలమైన వారసత్వాన్ని కలిగి ఉందన్నారు. ప్రత్యక్షంగా,పరోక్షంగా పది వేల మందికి ఉపాధిని అందిస్తుందన్నారు. జాతీయ స్థాయిలో వినియోగ దారులను కలిగి ఉందన్నారు. ఉత్పత్తులు, సేవలలో నాణ్యతను కచ్చితంగా పాటించడం, కార్పొరేట్ గవర్నెన్స్, వ్యాపార నీతి అత్యున్నత ప్రమాణాలతో గుర్తింపు పొందిందన్నారు. తెలంగాణలోని సూర్యాపేట, ఆంధ్రప్రదేశ్లోని కర్నూలు, విశాఖపట్నం జిల్లాలు, తమిళనాడులోని టుటికోరిన్లో ఉన్న కర్మాగారాలతో కంపెనీ మొత్తం సామర్థ్యం 1235 ఎం టీ పీ ఏ వద్ద ఉందన్నారు. మా తయారీ సౌకర్యాలన్నీ అత్యాధునిక సాంకేతికతను స్వీకరించాయన్నారు. అల్ట్రా ఆధునిక యంత్రాలతో అమర్చబడి ఉంటాయని తెలిపారు. మా దృష్టి ఎప్పుడు ఆవిష్కరణ, సాంకేతికత అప్ గ్రేడేషన్, కస్టమర్ సేవలపైనే ఉంటుందన్నారు. మహా సిమెంట్ కస్టమర్ల జాబితాలో ప్రధాన నిర్మాణ సంస్థలు, ఆర్ ఎం సీలు, రియల్ ఎస్టేట్ డెవలపర్లు ఉన్నారన్నారు. భారతదేశంలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఒరిస్సా, చత్తీస్ గఢ్, జార్ఖండ్, బీహార్, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర వంటి 11 రాష్ట్రాలలో కంపెనీ ఎనిమిది వేలకు పైగా నిబద్ధత కలిగిన డీలర్ నెట్ వర్క్ ను కలిగి ఉందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్లోని కర్నూలు జిల్లా బనగానపల్లె సమీపంలోని యనకండ్లలో మా ప్లాంట్ రాయలసీమలోని అన్ని మార్కెట్లకు సరఫరా చేస్తుందన్నారు. దూరదృష్టి, పరోపకారి, డాక్టర్ రామేశ్వర్ రావు జూపల్లిచే ఇది స్థాపించబడినది. మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ జే రంజిత్ రావు నాయకత్వంలో వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు.

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర – పాకాల : 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవాలని పాకాల మండల తహసిల్దార్ భాగ్యలక్ష్మి తెలిపారు. గురువారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా తహసిల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది, ప్రభుత్వ కళాశాల ,పాఠశాలల విద్యార్థులు తాసిల్దార్ కార్యాలయం వద్ద నుండి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్ టి సి బస్టాండ్ సమీపంలో మానవహారం ఏర్పాటు చేసి ఓటరు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు చాలా కీలకమైనదని, మంచి పాలకులను ఎన్నుకోవడంలో ఓటు వజ్రాయుధంగా పనిచేస్తుందని కావున ప్రతి ఒక్కరు ఓటర్లుగా నమోదు చేసుకుని ఐదు సంవత్సరములకు ఒకసారి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కచ్చితంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ పరదేశి, గ్రామ రెవెన్యూ అధికారులు , గ్రామ రెవెన్యూ సహాయకులు రెవిన్యూ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి పొత్తు ప్రజలే: మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మగ్దూమ్ మొహిద్దీన్

విశాలాంధ్ర – తిరుపతి : వైసీపీకి పొత్తులు అవసరం లేదని, రాష్ట్ర ప్రజలే వైసీపీకి పొత్తులని ఆ పార్టీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎండీ. మగ్దూమ్ మొహిద్దీన్ అన్నారు. గురువారం గూడూరు పట్టణంలోని దర్గావీధిలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మగ్దూమ్ మాట్లాడుతూ ప్రతిపక్షాలన్నీ ఏకమై వచ్చినా జగన్ మోహన్ రెడ్డి వెంట ప్రజలు ఉన్నారని స్పష్టం చేశారు. ఎన్ని దుష్ప్రచారాలు చేసినా, అసత్య ఆరోపణలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. ప్రజలు ప్రతిపక్షాల గురించి మీ పొత్తుల గురించి బాగా అర్థం చేసుకున్నారని, కేవలం టీడీపీ నాయకులు లాభాపేక్ష కోసం పని చేస్తున్నారని, జగనన్న ఒక్కడే ప్రజల కోసం, ప్రజా సంక్షేమం కోసం పాటుపడ్డారన్నారు. అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్ ను ముందుకు తీసుకు పోతున్నారని తెలిపారు. అలాగే ప్రతి పేదవాడి పిల్లల చదువుకు, వైద్యానికి పెద్ద పీట వేస్తూ రైతుల, మహిళల కష్టాలను దూరం చేస్తూ వారికి అండగా నిలిచిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కేవలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు. గూడూరు నియోజకవర్గంలోనూ గతంలో వైసీపీ సాధించిన ఓట్ల కంటే రెండింతలు మెజారిటీతో మేరిగ మురళీధర్ గెలవడం ఖాయమన్నారు.

గూడూరులో వికసిత్ భారత్ కార్యక్రమం

విశాలాంధ్ర – తిరుపతి: గూడూరులోని మున్సిపల్ కార్యాలయం వద.ద గురువారం వికసిత్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, మున్సిపల్ కమిషనర్ హాజరై కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. వీడియో కాన్ఫరెన్స్ లో ప్రధాని మోదీ కేంద్రం అమలు చేస్తున్న పీఎం విశ్వకర్మ పథకం, పీఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, పీఎం కిసాన్, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, ఉజ్వల యోజన, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, స్వచ్ఛభారత్ మిషన్, ఆయుష్మాన్ భారత్, పీఎం జన ఔషధి తదితర పథకాలపై ఆ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మిటికిరి వెంకటేశ్వర్లు, బీజేపీ పట్టణాధ్యక్షుడు అరికట్ల బాలకృష్ణ నాయుడు, గాలి ప్రకాష్ నాయుడు, బిందురెడ్డి, గుంజి శ్రీనివాసులు, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రికెట్ విజేత వాకాడు జట్టు

విశాలాంధ్ర – తిరుపతి : ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీల విజేతగా వాకాడు మండలం నెల్లిపూడి సచివాలయ జట్టు నిలిచింది. గురువారం గూడూరులోని ఏఈఆర్ ప్రభుత్వ స్టేడియంలో నిర్వహించిన క్రికెట్ పోటీలలో నెలిపుడి సచివాలయం జట్టు కోట మండలం కొత్తపట్టణం సచివాలయం జట్టుపై 16 పరుగుల తేడాతో గెలిచి నియోజకవర్గ విజేతలుగా నిలిచారు. ఈ జట్టు తిరుపతిలో నిర్వహించే జిల్లా స్థాయిలో పోటీలలో పాల్గొంటారని ఆడుదాం ఆంధ్ర గూడూరు నియోజకవర్గ కో ఆర్డినేటర్ శివ కుమార్ తెలిపారు.

సాయి సత్సంగ నిలయంలో మహా నవావరణ హోమం

విశాలాంధ్ర – తిరుపతి : శ్రీ విజయ దుర్గ పీఠాధిపతుల వారి దివ్య ఆశీస్సులతో పుష్య మాసం గురువారం సాయంత్రం పౌర్ణమి తిధిని పురస్కరించుకొనిసాయంత్రం శ్రీ విజయ దుర్గ అమ్మవారి నక్షత్ర నవగ్రహపూర్వక ఆదిదేవతా ప్రత్యధి దేవతా సహిత మహానవావరణ హోమం నిర్వహించారు. భక్తులు విశేష కార్యక్రమంలో భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

మన పాలకులను ఎన్నుకునే ఆయుధం ఓటు : కె. జయచంద్ర

శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం

విశాలాంధ్ర – రేణిగుంట : మనలను పరిపాలించే మన పాలకులను ఎన్నుకునే ఆయుధం ఓటు హక్కు మాత్రమే అని కళాశాల ప్రిన్సిపాల్ కె. జయచంద్ర తెలిపారు. రేణిగుంట మండలం తిరుపతి – కరకంబాడీ రహదారి శ్రీరామ ఇంజనీరింగ్ ఇనిస్టిట్యూట్ ఇన్నోవేషన్ సెల్ మరియు జాతీయ సేవ విభాగం వారి ఆధ్వర్యంలో గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కె. జయచంద్ర మాట్లాడుతూ మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడి సందేశాన్ని స్క్రీన్ ల ద్వారా విద్యార్థులు తిలకించారన్నారు. మన దేశం ప్రజాస్వామ్య దేశం, మనకు నచ్చిన నాయకుడిని ఎంచుకునే అవకాశం మనకు ఉందని అందుకు అవసరమైన ఆయుధమే ఓటు హక్కు అని తెలిపారు. 18. సం.లు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్ గా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ మన్నెం. రామిరెడ్డి, డైరెక్టర్స్ మన్నెం. రామసుబ్బారెడ్డి , మన్నెం. అరవిందుకుమార్ రెడ్డి, జాతీయ సేవ విభాగం ఆఫీసర్ యెస్. చక్రిశ్రీధర్, ప్రోగ్రాం కన్వీనర్ జమీల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

మదనపల్లి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిని కలిసిన జిల్లా వక్ఫ్ బోర్డు కార్యదర్శి

విశాలాంధ్ర -పలమనేరు : 2024 ఎన్నికలలో మదనపల్లి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిసార్ అహ్మద్ ఎంపిక కాబడిన శుభసందర్భంగా చిత్తూరు జిల్లా వక్ఫ్ బోర్డు కార్యదర్శి హాజీ మొహియుద్దీన్ బాషా పలమనేరు మరియు మదనపల్లి లోని బంధు వర్గం,మిత్రులు తో కలిసి గురువారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి నిసా ర్ అహ్మద్ పిలుపు మేరకు మదనపల్లి లోని బంధు వర్గం,మిత్రులు ఎన్నికలలో వై సిపి పార్టీ ని బలపరచేందుకు కృషి చేయాలని కోరారని సుమారు 250 పై చిలుకు ఓట్లు మా బంధువర్గం, మిత్రులవి మదనపల్లె లో ఉన్నాయని ఎన్నికల క్యాంపెయిన్ లో పాల్గొని గెలుపుకు తమ వంతు కృషి చేస్తామని హాజీ మొహియు ద్దిన్ బాషా తెలిపారు.

సీఎం జగన్మోహన్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించిన ఎంపీపీ

విశాలాంధ్ర – కార్వేటి నగరం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి కార్వేటి నగరం ఎంపీపీ ఆర్ లతా బాలాజీ బుధవారం రేణిగుంట విమానాశ్రయంలో పుష్ప గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ నారాయణస్వామిని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించుకుంటామని పేర్కొన్నారు. అలాగే 20 24 జరిగే ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, మరల ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి రావడం తథ్యమని జోశ్యం చెప్పారు.

బర్డ్ ట్రస్టుకు రూ.11 లక్షలు విరాళం

విశాలాంధ్ర – తిరుపతి: ఢిల్లీకి చెందిన రమా సివిల్ ఇండియా కన్ స్ట్రక్షన్ ప్రయివేట్ లిమిటెడ్ సంస్థ తరపున వారి ప్రతినిధి తిరుపతికి చెందిన వై.రాఘవేంద్ర గురువారం బర్డ్ ట్రస్టుకు 11 లక్షల రూపాయలు విరాళంగా అందించారు. ఈ మేరకు విరాళం డిడిని తిరుపతిలోని శ్రీ పద్మావతి విశ్రాంత గృహంలో జేఈవో సదా భార్గవికి దాత అందజేశారు.

కుంభమేళాలో సిద్ధమైన కొత్త రాజ్యాంగం

----- ప్రొఫెసర్ హరగోపాల్ హెచ్చరిక -----

విశాలాంధ్ర – తిరుపతి: ఇస్లామిక్ దేశాలలో లాగా మన దేశంలోనూ మత విలువల ఆధారంగా ప్రత్యామ్నాయ రాజ్యాంగం రాబోతోందని పౌరహక్కుల నేత, సామాజిక శాస్త్రాల విశ్లేషకులు ప్రొఫెసర్ జి. హరగోపాల్ హెచ్చరించారు. అలహాబాద్ లో ఇప్పటికే కుంబమేళా రాజ్యాంగం తయారైందని, 2024 ఎన్నికల తరువాత దానికి మద్దతు లభిస్తే అది అమలులోకి వస్తుందని అన్నారు. తిరుపతిలోని ఎస్వీ యూనివర్సిటీ సెనెట్ హాల్ లో 'రాజ్యాంగం-నైతికత' అన్నఅంశంపై పౌరచైతన్య వేదిక ఆధ్వర్యంలో గురువారం ఉదయం వేదిక గౌరవాధ్య క్షులు రాఘవ శర్మ అధ్యక్షతన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్యవక్తగా హాజరైన హరగోపాల్ మాట్లాడుతూ, రాజ్యాంగ సభలో 1949 లోనే జరిగిన చర్చ సందర్భంగా, ఈ రాజ్యాంగం మనది కాదని, ఇది చీలికలు పేలికల రాజ్యాంగమని, పాశ్చాత్య విలువలు కలదని, మన సంస్కృతికి సంబంధించింది కాదని కొందరు ఆనాడే విమర్శించారన్నారు. ఆనాడు అలా విమర్శించిన వారే ఈనాడు కుంభమేళాలో సర్వసంగ పరిత్యాగులైన సాధువులు తయారు చేసిన రాజ్యాంగాన్ని తీసుకురావాలని ప్రయత్నిస్తున్నారని హెచ్చరించారు. ఇస్లాంలో కానీ, క్రైస్తవంలో కానీ ఒకే దేవుడు, ఒకే తాత్విక చింతన కనుక ఇస్లామిక్ దేశాల్లో మత విలువల ప్రాతిపదికన రాజ్యాంగం అమలవుతోందని అన్నారు. హిందూ మతంలో ఆరు తాత్విక చింతనలున్నాయని, ఒక్కో ప్రాంతంలో ఒక్కో దేవుడని, ఏ దేవుడిని ఆధారం చేసుకుని, ఏ తాత్వికతను ఆధారం చేసుకుని మత రాజ్యాన్ని ఏర్పాటు చేయడం సాధ్యమవుతుందని ప్రశ్నించారు. హిందూ మతం నుంచి కొన్ని విలువలతో రాజ్యాంగాన్ని తయారు చేయాలని కొందరుప్రయత్నం చేయగా, అంబేద్కర్ దాని మూలాలను ప్రశ్నించారని గుర్తు చేశారు. ఈ రాజ్యాంగాన్ని వ్యతిరేకించేవారు సమానత్వాన్ని అంగీకరించరని, సమానత్వం అంటే ఎదగడానికి ప్రతి మనిషికీ సమాన అవకాశాలు కల్పించడమేనని నిర్వచించారు. మహిళల హక్కులను ఏ ఒక్క మతం అంగీకరించదని, ఈ రాజ్యాంగాన్ని వ్యతిరేకించే వారు ముందుకు రావడంతో, పరిమితమైన హక్కులున్నప్పటికీ ఈరాజ్యాంగాన్ని సమర్థించాల్సి వస్తోందని అన్నారు. ఈ రాజ్యాంగంలో పేర్కొన్నటువంటి సమాజం కంటే ఉన్నతమైన సమాజాన్ని నిర్మించుకోవ లసిన సమయంలో , ఉన్న రాజ్యాంగాన్ని కాపాడుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని హరగోపాల్ వివరించారు. మానవ సంబంధాలను పునరుద్ధరించవలసిన సమయం ఆసన్నమైందని ఆయన తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఎస్వీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, భారత రాజ్యాంగంలో ఈనాటి సమాజానికి కావలసిన నైతికత ఉందని, మనకు సమానమైన న్యాయం జరిగేలా రాజ్యాంగ పీఠిక రాశారని అన్నారు. భారతీయుడు ఎలా ఉండాలో చూపిన రాజ్యాంగంలో పౌరుడి హక్కులే కాకుండా బాధ్యతలు కూడా పేర్కొన్నారని తెలిపారు. హరగోపాల్ భావజాలంతో తనకు ఏకీభావం లేకపోయినా, వారు మాట్లాడే విధానం, విశ్లేషించే విధానం, సమస్యను చెప్పే విధానం చాలా బాగుంటుందని, వారిక్కడికి రావడం తమ విశ్వవిద్యాలయం చేసుకున్న పుణ్యమని కొనియాడారు. మానవ విలువలు కాలాను గుణంగా మారుతుంటాయని, ప్రాంతంతో పాటు కాలం కూడా వాటిని నిర్దేశిస్తుందని అన్నారు. పౌరచైతన్యవేదిక లక్ష్యాలను, కర్తవ్యాలను వేదిక ప్రధాన కార్యదర్శి కుమార్ రెడ్డి వివరించారు. వేదిక కోశాధికారి హరీష్ స్వాగతం పలికిన సభకు వేదిక అధ్యక్షులు వాకా ప్రసాద్ వందనసమర్పణ చేశారు.

విద్యుత్ ఛార్జీల ప్రతిపాదనలపై బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ

విశాలాంధ్ర – తిరుపతి : ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపి.ఎస్పిడిసిఎల్) 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను సమర్పించిన ఆర్థిక ఆవశ్యకత, విద్యుత్ ఛార్జీల ప్రతిపాదనలపై ఈనెల 29వతేదీ నుంచి 31వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణా మండలి (ఏపిఈఆర్సి) బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ / ఆన్లైన్ విధానంలో నిర్వహించనున్నట్లు ఏపిఎస్ పిడిసిఎల్ చైర్మన్ – మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖపట్నంలోని ఏపిఇపిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయం నుంచి ఈనెల 29, 30, 31వతేదీల్లో ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, తర్వాత మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు జరిగే ప్రజాభిప్రాయ సేకరణ ప్రత్యక్ష కార్యక్రమాన్ని వినియోగదారులు, అభ్యంతరదారులు లైవ్ స్ట్రీమింగ్ లింక్ https://www.apeasternpower.com/ apercpublichearing ద్వారా వీక్షించవచ్చని తెలియజేశారు. ఏపిఈఆర్సి చైర్మన్ జస్టిస్ సి.వి. నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమం ద్వారా అభ్యంతరదారులు తమకు సమీపంలోని ఏపిఎస్పిడిసిఎల్ సర్కిల్ కార్యాలయాల నుంచి గానీ, లేదా డివిజనల్ కార్యాలయాల నుంచి గానీ పాల్గొని, టారిఫ్ ప్రతిపాదనలపై సూచనలు/ అభ్యంతరాలు/అభిప్రాయాలను తెలియజేయవచ్చని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఒకే చోట ప్రభుత్వ భవనాల సముదాయం

---- తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ----

విశాలాంధ్ర – రామచంద్రపురం : అధునాతన హంగులతో రామచం ద్రపురం మండలం గంగిరెడ్డి పల్లి గ్రామపంచాయితీలో రూపుదిద్దుకున్న ప్రభుత్వ భవనాల సముదాయం స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందని తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రశంసించారు. రామచంద్రపురం మండలం గంగిరెడ్డి పల్లి పంచాయతీలో సచివాలయ భవన ప్రాంగణాన్ని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రారంభించారు. రూ.1 కోటి నిధులతో అత్యాధునిక వసతులతో ఒకే ప్రాంగణంలో గ్రామ సచివాలయ వ్యవస్థకు సంబంధించిన భవన సముదాయాలను ఇక్కడ నిర్మించారు. ఎకరా స్థలంలో ఆహ్లాదకర వాతావరణంలో సచివాలయ భవనంతో పాటు ఆర్బీకే, వైఎస్సార్ హెల్త్ క్లినిక్, మహిళా స్వయం సహాయక సంఘ భవనాన్ని తీర్చిదిద్దడం అభినందనీయమని మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. రూ.40 లక్షలతో గ్రామ సచివాలయం, రూ.23.94 లక్షలతో రైతు భరో సా కేంద్రం, రూ.21.80 లక్షలతో వైఎస్సార్ హెల్త్ క్లినిక్, రూ.14.00 లక్షలతో మహిళా స్వయం సహాయక సంఘ భవనం,10.00 లక్షలతో అంగన్వాడి కేంద్రం,2.50 లక్షలతో ఆర్వో ప్లాంట్ 2.00 లక్షలతో యోగా జ్ఞాన మందిరం నిర్మాణం జరిగినట్లు వెల్లడించారు. ప్రభుత్వ పథకాలు అందుకున్న లబ్ధిదారుల వివరాలను సచివాలయంలో ప్రదర్శించాలని అధికారులను ఆదేశించారు. ఈ%−−%క్రాప్ ఎలా చేస్తున్నారని ఆర్బీకే సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వైఎస్సార్ హెల్త్ క్లినిక్లో డాక్టర్, సిబ్బందిని పలకరించి ప్రజలకు అందిస్తున్న సేవలను ఆరా తీశారు. ఏ ఒక్కరికీ ఇబ్బంది లేకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఉద్యోగులు, సిబ్బంది ఎంతమంది ఉన్నారని ప్రశ్నించారు. వసతులపై ఆరా తీశారు. స్థానిక నేతలు, కార్యకర్తలతో మాట్లాడారు. సీఎం జగన్ పాలనలో.. సీఎం జగన్ పాలనలో ప్రజల చెంతకే ప్రభుత్వ కార్యాలయాలు అందుబాటులోకి వచ్చా యన్నారు.. తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి. గతంలో అధికారుల వద్దకు వెళ్లేందుకు ఎంతో వ్యయప్రయాసలకు గురికావాల్సి వచ్చేదన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా జన్మభూమి కమిటీలు వంటి మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా ప్రజల బ్యాంక్ ఖాతాలకే జమ చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధిలో చంద్రగిరి నియోజకవర్గం ఆదర్శంగా నిలుస్తోందని వెల్లడించారు. నిర్విఘ్నంగా సంక్షేమ పథకాలు అమలుకు సీఎం జగన్ ను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమానికి తరలివచ్చిన ప్రజలకు భోజన ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బ్రహ్మానంద రెడ్డి, జడ్పిటిసి ఢిల్లీ భాను కుమార్ రెడ్డి, డి ఎం హెచ్ ఓ శ్రీహరి,మండల అధ్యక్షులు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మార్వో చిన్న వెంకటేశ్వర్లు, ఎంపీడీవో శ్రీనివాసులు, మండల వ్యవసాయ అధికారి ప్రవంతి, ఏపీఎం రాధమ్మ,వైస్ ఎంపీపీ లావణ్య చంద్రబాబు, సర్పంచులు భారతి, గోవర్ధన్ యాదవ్, మురగయ్య, టెండూల్కర్, ఎంపీటీసీలు చంద్రశేఖర్ రెడ్డి, మునీంద్ర బాబు, కృష్ణవేణి , రాజేష్ డివిజన్ అధ్యక్షులు బాబు యాదవ్, ముచ్చేలి భాస్కర్ రెడ్డి, నాయకులు నాదెండ్ల గోపి చౌదరి,యశ్వంత్ రెడ్డి, భాస్కర్ రాయల్, శేషాద్రి రెడ్డి, భాస్కర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని గురువారం మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ నేత కన్నా లక్ష్మీనారాయణ దర్శించుకున్నారు. ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఈయనకు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ తహసీల్దార్ రవికుమార్

విశాలాంధ్ర – కార్వేటినగరం: జిల్లా ఉత్తమ తహసీల్దార్ రవికుమార్ జిల్లా కలెక్టర్ షన్మోహన్ చేతుల మీదుగా గురువారం అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్న ఉత్తమ అవార్డుతో బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఓటరు నమోదు కార్యక్రమంలోను రెవిన్యూ సమస్యల పరిష్కారంలోను అత్యంత నైపుణ్యాన్ని ప్రదర్శించి సకాలంలో పూర్తి చేయడం వల్లే జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు అందుకున్నాని తెలిపారు. జిల్లా కలెక్టర్ షన్మోహన్ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ తహసీల్దార్గా అవార్డు అందుకుంటున్న రవికుమార్.

జిల్లా ఉత్తమ ఏఈఆర్ఓగా అరుణ

విశాలాంధ్ర -చిత్తూరు : చిత్తూరు జిల్లా ఉత్తమ ఏఈఆర్వో గా చిత్తూరు నగర కమిషనర్ అరుణ ప్రశంసా పత్రం, మెమెంటో అందుకున్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గురువారం నాగయ్య కళాక్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ ఏఈఆర్వో గా ప్రశంసా పత్రం, మెమెంటోను కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఎస్ షన్మోహన్ సీనియర్ సివిల్ జడ్జ్ ఐ.కరుణ కుమార్, జేసీ పి.శ్రీనివాసుల చేతుల మీదుగా అందుకున్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు చిత్తూరు నగరంలో ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ- 2024 కార్యక్రమాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. స్వీప్ కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. కళాశాల విద్యార్థులు, డ్వాక్రా మహిళలు, వార్డు కార్యదర్శులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులను భాగస్వామ్యం చేస్తూ నగరంలో పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించడంతో ఈ పురస్కారం అందుకున్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో
దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.
పనిచేయవలసిన మండలాలు :
తిరుపతి, వడమాలపేట, డక్కిలి, దొరవారిసత్రం, తడ, సూళ్ళూరుపేట రూరల్, గూడూరు రూరల్,
వెంకటగిరి రూరల్, నగరి, పూతలపట్టు, ఐరాల, తవణంపల్లి, పెనుమూరు,
ఎస్.ఆర్.పురం, చిత్తూరు రూరల్, పలమనేరు రూరల్, గుడుపల్లి, శాంతిపురం
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబరు: 94909 52134